VISALAANDHRA VIJAYAWADA-4. Phone 376

* * * Regd No. H 203

విశాలాంధ్ర

సం॥766

సంపుటి 14 సంచిక 156] విజయవాడ • 17-8-1964 సోమవారం [4 పేజీలు 7 పై

'విశాలాంధ్ర'
చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	28 00	30 00
ఆరు మాసాలు	14 00	15 00
మూడు మాసాలు	7 00	7 75
ఒక మాసం	2 40	2 60

బోనస్ సమస్యపై కేరళలో 3500 మంది గీత కార్మికుల సమ్మె

ఎర్నాకులం ఆగస్టు 13

బోనస్ సమస్యపై పారూల్ అళ్వే అంగమలై ఎర్నాకులం మట్టంచేరి మొదలగు ప్రాంతాలలోని 3500 మంది గీత కార్మికులు నేటినుండి సమ్మె ప్రారంభించారు సమ్మెకు అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకత్వం వహిస్తున్నది

ధరల పెరుగుదల పురస్కరించుకొని ఆర్థిక విధాన పునఃపరిశీలన

దేశాన్నెదుర్కొంటూన్న సమస్యలకు ప్రధాని శాస్త్రి తలపెడుతూన్న "పరిష్కారమార్గం"

వియత్నాం, కాంగోల్లో అమెరికా జోక్యం

ప్రపంచానికే ఒక సవాలని మాస్కో రేడియో హెచ్చరిక

మాస్కో ఆగస్టు 15

వియత్నాం కాంగోలలో అమెరికా జోక్యం కల్పించుకొనడం ద్వారా ఒక వారంలోనే రెండుమార్లు "ప్రపంచాన్ని బహిరంగంగా నవాల్ చేసిందని దీనినిబట్టి అమెరికా విదేశాంగ విధాన స్వభావం స్పష్టమైందని మాస్కో రేడియో విశదంగా విమర్శించింది

కాంగోకు అమెరికా విమానాలను, గాలి గుమ్మటం సైనిక దళాలను పంపిందన్న వార్త అనేక దేశాల్లో ఆందోళన కలిగించింది అమెరికా ఈ విధంగా తన సైనికులను కాంగోలో దింపడం వాస్తవంగా కాంగో వ్యవహారాలలో అమెరికా ప్రత్యక్ష జోక్యం ప్రారంభం కావడమే"నని మాస్కోరేడియో స్పష్టీకరించింది

కాంగోలోని విద్రోహ షోంబే ప్రభుత్వానికి సైనిక సహాయం చేయడం భద్రతా వంపం తీర్మానాలను అమెరికా బహిరంగా ఉల్లంఘించడమేనని విమర్శించింది.

కాంగో చుట్టువట్ల సంభవించుతున్న పరిణామాలలో అమెరికా విదేశాంగ విధానం స్వభావం స్పష్టంగా గోచరిస్తుంది. దక్షిణ వియత్నాం వలెనే కాంగోలో కూడా "కేలు తొమ్మ పరిలాలనపై ఆధిపత్య ఆధారపడింది. దక్షిణ వియత్నాంలో జనరల్ ఖాన్ కాంగోలో విద్రోహి షోంబే - విదేశీయుల మద్దతుతోనే అధికారంలో కొచ్చాడనే యదార్థాన్ని ఎవరూ మరుగుపర్చలేరు అని స్పష్టీకరించింది.

కాంగోలో జాతీయ విముక్తి సైన్యాల విజయాన్ని గురించి ప్రస్తావిస్తూ ఈ దళాలకు విదేశాలనుండి అయుధాలు అందుతున్నట్లు పశ్చిమ రాష్ట్రాలవారు చెబుతున్నారు. కాంగోలో తమ ప్రత్యక్ష జోక్యాన్ని సమర్థించుకొనడానికి ఇది వీరు చేస్తున్న ప్రచారం మాత్రమే"నని మాస్కో రేడియో స్పష్టీకరించింది

అంతకుముందే ఉద్రిక్తంగాఉన్న పరిస్థితిని అమెరికా దర్యాలు మరింత విషమింపజేశాయి అని ప్రకటించింది.

విదేశీ సైనిక జోక్యం తొలగాలి

పారిస్ ఆగస్టు 14

సైప్రస్ కాంగో అగ్నేయాసియాలో విదేశీ జోక్యం మానాలని ఫ్రెంచి ప్రభుత్వం నేడు గట్టిగా విజ్ఞప్తి చేసింది

ఈ మూడు ప్రదేశాలలో ఘర్షణలు ప్రారంభమైనాక ఫ్రెంచి మంత్రివర్గం సమావేశం కావడం ఇదే ప్రథమం. సమావేశంలో విదేశాంగమంత్రి మారిస్ కువే దే మర్విల్లే విపేదిక విన్న తర్వాత ఇంతో చైనాలో సైనికదర్యాలు మానాలనీ, 14 దేశాల జెనీవా సభను తిరిగి సమావేశ పరచాలనీ మంత్రివర్గం విజ్ఞప్తి ప్రకటించింది

హనోయిలో ఒప్పందం చేసుకొన్న సైప్రస్ రాజ్యాంగం పాతబడి పోయిందనీ గ్రీసు టర్కీలు వారస్వరం పట్టుదలలు విడనాడి ముఖాముఖి రాజీ చేసుకోవడానికి ఫ్రాన్సు పాయపడుతుందనీ మంత్రివర్గం అంది.

కాంగోలో విదేశీ జోక్యాన్ని ఖండించింది అయితే ఆర్థికంగానూ సామాజికంగానూ సాయపడేందుకు ఫ్రాన్సుకూడా సిద్ధమేనని వాగ్దానం చేసింది.

మంత్రివర్గ సమావేశానికి జనరల్ డిగోల్ అధ్యక్షత వహించారు

కాంబోడియాపై అమెరికా విషప్రయోగం

107 మంది మరణించినట్లు మంత్రిత్వశాఖ ప్రకటన

పొనాంపెన్ ఆగస్టు 16

దక్షిణ వియత్నాం తరపున పని చేసే అమెరికా విమానాలు కాంబోడియా దేశంలోని రటిన్‌కిరి ప్రాంతంపై విషపదార్థాన్ని చల్లడంద్వారా 107 మంది చనిపోయారని కాంబోడియా సమాచార మంత్రిత్వశాఖ నేడు ప్రకటించింది

దీనిపై కాంబోడియా చేసిన ఫిర్యాదును బ రా వలో అమెరికా ప్రతినిధి స్టీవెన్‌సన్ నిరాకరించడంవల్ల కాంబోడియా మంత్రిమండలి నిరసన తెలిపింది

రాసాయనిక పదార్థాలను ఉపయోగించడం పూర్తిగా ప్రమాదకరమనీ దక్షిణవియత్నాం చేసే వాదనలను కూడా కాంబోడియా నిరసించింది

అంతర్జాతీయ సంస్థద్వారా ఈ విషయంలో దర్యాప్తు జరపాలన్న అమెరికా డిమాండ్‌ను తిరస్కరిస్తూ ఈ డిమాండ్ కాంబోడియాను అవమానించడమని అమెరికా దక్షిణ వియత్నాంలచే రసాయనిక విషపదార్థాల దురాక్రమణకు గురైన ప్రజానీకాన్ని కాంబోడియా అధికార్లు గుర్తించగలరని పేర్కొన్నారు

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ఎర్రకోటపై పతాకావిష్కరణచేస్తూ ప్రసంగం

న్యూఢిల్లీ ఆగస్టు 15

ధరల పెరుగుదలను నిరోధించేందుకు కొన్ని చర్యలు తీసుకునే విషయమై ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఈ వృష్యా దేశ ఆర్థిక విధానాన్నికూడ పునఃపరిశీలన చేయాలని ప్రభుత్వంభావిస్తున్నది అని ప్రధాని శ్రీ శాస్త్రి నేడిక్కడ 17వ స్వాతంత్ర్య వార్షికోత్సవం సందర్భంలో చరిత్రాత్మకమైన ఎర్రకోటపైనుండి ప్రసంగిస్తూ అన్నారు

అంతకుముందు ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎర్రకోటవద్దకు ప్రధానమంత్రి రాగానే ఆయన గౌరవార్థం పైకవందనం సమర్పించబడింది.

నేటి సూర్యోదయంనుండి కుండపోతగా వరం కురుస్తున్నప్పటికీ లెక్కచేయకుండ పెద్ద జనసందోహం ఎర్రకోటకు చేరుకుంది ఎర్రకోట బురుజుమెట్లు ప్రధాని శ్రీ శాస్త్రి ఎక్కుతుండగా అక్కడ గుమిగూడిన ప్రజలు పెద్ద పెట్టున హర్షధ్వనులు చేసారు

శ్రీ శాస్త్రి తన ప్రసంగంలో ఇ కా ఇలా అన్నారు:

అంతరతంగా మనం ఐక్యతను ప్రదర్శించనిదో ప్రపంచ దేశాల దృష్టిలో మనకంత గౌరవం ఉండదు మత భాష కుల ప్రాంతీయ విభేదాలన్నిటినీ త్రోసిపుచ్చి జాతీయ ఐక్యతను పాటించాలి దేశం యొక్క నిజమైన రూపం ఆ దేశ ప్రజల హృదయాల్లో ఉంటుంది సమైక్యంగా ఉండటానికి మనం కంకణం ధరిస్తే మనదేశం బలోపేతమయిన దేశంగా రూపొందుతుంది ప్రపంచ గౌరవాన్ని మన్నలను పొందగలదు ఈ సమస్యపై విభేదాలు ఉంటే దేశంయొక్క శక్తి సామర్థ్యాలన్నీ వృధా అవుతాయి మనం బలహీనం పడుతాం

ప్రభుత్వాన్ని విమర్శించే పద్ధతికి నేను వ్యతిరేకినికాను ప్రతిపక్షపార్టీలు ప్రభుత్వాన్ని విమర్శించవలసిందే అయితే ఆ ఎమర్శ ప్రజాస్వామిక పద్ధతిలోజరగాలి దేశదేవిరంలో జాతీయ సమైక్యత అత్యంత ప్రధానమైనది.

ఆహార పరిస్థితి

భారతదేశం, నేడు అత్యంత కిష్టమైన ఆహార పరిస్థితిని ధరలు పెరుగుదలను ఎదుర్కొంటున్నది పార్టీ పద్ధతులపై ఈ సమస్యలు పరిష్కారం కావు ఈ సమస్యల పరిష్కారానికి జాతీయ దృక్పథం అవసరం అందుచేత యావత్ ప్రజానీకం ఈ దృక్పథాన్ని అలవరచుకొని సమస్యల పరిష్కారానికి పూనుకోవాలి ఈ పంథా ద్వారానే మన దేశం సర్వ సంపన్నమైన, బలోపేతమైన దేశంగా వర్ధిల్లగలదు

పంచవార్ష బెల్లం బట్టలు మానెలాంటి నిత్యజీవితావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయి ఈ ధరలు పెరుగుదలకు మూల కారణ మేమిటో కనుగొనాలి గత పదిహేను సంవత్సరాలలోను పంచవర్ష ప్రణాళికల

(మిగతా 4 వ పేజీలో)

లావోస్ సమస్యపై పారిస్ సమావేశం

ఈ నెల 24 న ప్రారంభానికి సోఫనోవాంగ్ అంగీకారం

వియంతయాన్ ఆగస్టు 15

పారిస్‌లో జరిగే లావోస్‌లోని మూడు పక్షాల నాయకుల సమావేశం ఈనెల 24 వ తేదీన ప్రారంభం కావడానికి పాథెట్‌లావో నాయకుడు సోఫనోవాంగ్ అంగీకరించారని తటస్థపక్ష ప్రధాని సోవన్నాఫోమా నేడిక్కడ చెప్పారు.

పారిస్ సమావేశం దర్యాప్తీయాంశాల్లో లావోస్‌పై జెనీవా మహాసభకు ప్రతినిధులను ఎన్నుకునే విషయంతో సహా మరికొన్ని సమస్యలు వుండాలని సోఫనోవాంగ్ నొక్కి చెప్పినట్లు ఇక్కడికి అందిన వర్తమానంబట్టి తెలుస్తుంది

ఈ విషయాన్నిపారిస్ సమావేశం దర్యాప్తీయాంశాల్లో ప్రథమ అంశంగా పు డడానికి సోవన్నఫోమా అంగీకారం తెలుపుతూ సోఫనువాంగ్‌కు ప్రత్యుత్తరం రాశారు

జెనీవా మహాసభ జరగడానికి సోవనోఫోమా పెట్టిన షరతుల గురించి కూడా పారిస్ సమావేశం చర్చిస్తుంది

జెనీవా మహాసభ ఆహ్వానితులైన త్రిపక్ష రష్యాలు అంతర్జాతీయ మంత్రులు కమీషన్ సభ్యులైన భారత పోలెండు కెనడాలు పారిస్ సమావేశంలో పాల్గొనవని సోవన్నఫోమా చెప్పారు.

పారిస్ సమావేశ వివాదాలను పరిష్కరించే నిమిత్తం లావోస్‌లోని ఫ్రెంచి రాయబారి జాన్ సైదానంలోని పాథెట్ లావో కేంద్రం భాగాలకు బయలుదేరనున్నట్లు తెలుస్తున్నది

ఈ నెల 20 వ తేదీన ఇక్కడనుండి బయలుదేరి పారిస్ వెళ్ళడానికి సోవన్నఫోమా ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు

రాజోలు తాలూకా మల్కిపురం గ్రామ పంచాయితీ శ్రీ ముదుమూరి కామరాజుగారి అధ్యక్షతను న మా వే శ మై మల్కిపురం గ్రామంలో చౌకదిపో ఏర్పాటు చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానించింది

దక్షిణవియత్నామ్, అమెరికా ఉమ్మడి సైనిక సంస్థ: ఏర్పాటుకు సన్నాహాలు

సైగాన్ ఆగస్టు 15

వియత్నాం ప్రజా విముక్తి దళాలపై యుద్ధం సాగించడానికి అమెరికా - దక్షిణవియత్నాం ఉమ్మడి సైనికసంస్థ ఏర్పాటుకు ప్రయత్నాలు సాగుతున్నట్లు ఇక్కడ సైనిక వర్గాల ద్వారా విశ్వసనీయంగా తెలుస్తూ వుంది

అమెరికా సైనికాధికారులు దక్షిణవియత్నాం సైన్యాలకు ఇకమీదట శేవలం సలహాదార్లుగా మాత్రమే వుండడమేగాక సైనికదాడుల్లో పాల్గొంటారని సైనికాధికార వర్గాలు చెప్పిన దానినిబట్టి తెలుస్తూంది.

ఈ నూతన సంబంధబాంధవ్యాల మూలంగా ఇకమీదట దక్షిణవియత్నాం సైన్యాలు అమెరికావారి ఆదేశాలమేరకే వ్యవహరిస్తాయని అర్థంగాధని ఆ వరలు తెల్పాయి

అయితే అమెరికావారి సలహాను మొత్తంగా దక్షిణవియత్నాంవారు నిరాకరిందటోరని సైనిక వర్గాల్లో ఇద్దరూ భాగస్వాములుగా వుంటారని కూడా వారు అన్నారు

ఉమ్మడి సైనిక సంస్థ ప్రధాన కార్యాలయం సైగాన్‌కు వాయవ్యంగా 46 మైళ్ళ దూరంలోఉన్న కేవ్ పెయింట్ జాక్వెస్‌వద్ద ఏర్పరుస్తారు

దక్షిణ వియత్నాం పై నికటం సైగాన్ లోనే వుంటుందని అయితే వ్యూహం ఎత్తుగడలకు సంబంధించిన నిర్ణయాలన్నీ ఎక్కువగా పెయింట్ జాక్వెస్‌లో రూపొందిస్తారని వారు అన్నారు

కాంగోలో ప్రత్యక్ష జోక్యం కలిగించుకొంటూవుంది

ఈ సైనిక సహాయంక్రింద నాలుగు నీ 130 కారో విమానాలు మరో మూడు హెలికాప్టర్లను పంపుతుందని వారు తెలియజేశారు బీరాటం జరపడానికి గూఢచారిదర్యలు జరపడానికి సైనిక శిక్షణ యివ్వడానికి అన్ని విధాలా ఉపకరించే టి 28 రకం విమానాలను పరిమిత సంఖ్యలో అమెరికా గత రెండేండ్లలోనూ కాంగోకు అందజేసిందని వారు చెప్పారు నీ 45 రకం రవాణా విమానాలను కూడా సమకూర్చి చేసిందని అన్నారు. అయితే ఈ విధంగా అందజేసిన విమానాల సంఖ్య ఎంతోమాత్రం వారు చెప్పలేదు

కాంగోలో స్థానికావసరాల నిమిత్తం విద్రోహ షాంబే ప్రభుత్వం తన యిష్ట వచ్చినట్లు ఉపయోగించుకొనడానికి వీలుగా ఈ విమానాలు అందజేయబడ్డాయని వారు ప్రకటించినదానినిబట్టి తెలుస్తూవుంది

రైల్వే పనివారికి ఆహార పదార్థాలు

న్యూఢిల్లీ ఆగస్టు 14

బియ్యం గోధుమలు పంచదార మున్నగు జీవితావసర వస్తువులను సరసమైన ధరలకు రైల్వేపనివారికి అందించే బాధ్యతను ప్రభుత్వం తీసుకోని పక్షంలో పరిస్థితి విషమించి కార్మిక అశాంతికి త్రోవ తీస్తుందని అఖిలభారత రైల్వే పనివారల ఫెడరేషన్ అధ్యక్షురాలుశ్రీమతి మణిబెన్ కారా నేడిక్కడ ఒక పత్రికా సమావేశంలో మాట్లాడుతూ హెచ్చరించారు

రైల్వేమంత్రి శ్రీ రామసుభగ్ సింగ్‌ను నేడు తాను కలుసుకొని సబ్సిడీ రేట్లకు ఆహార ధాన్యాలను అందించే విషయమై 1948 కి పూర్వం వున్న విధానాన్ని పునరుద్ధరించవలసినదిగా డిమాండ్ చేశానని ఆమె తెలియచేశారు ప్రస్తుతం వున్న యంత్రాంగంద్వారా గానీ అలాంటి యంత్రాంగం లేదిచోట్ల కలెక్టర్ల ద్వారాగానీ ధాన్యాలను స్వీకరించిన ధరలకు సంపకం చేయడానికి ఏర్పాట్లుచేయవలసినదిగాఆమెమంత్రినికోరారు

ఉద్యోగులకూ రైల్వే పరిపాలనా శాఖకూ ఒప్పందం సాధ్యంకాని విషయా లన్నింటిని మధ్యవర్తి నిర్ణయానికి నివేదించడానికి రైల్వే మంత్రి సూత్రప్రాయంగా అంగీకరించారని ఆమె చెప్పారు

సైప్రస్‌కు రష్యా సాయం

సోవియట్ ప్రభుత్వ వాగ్దానం

మాస్కో ఆగస్టు 15

సైప్రస్‌పై విదేశీయులు సాయుధ దండయాత్రకు పాల్పడితే సైప్రస్ స్వాతంత్ర్య పరిరక్షణకు సోవియట్ ప్రభుత్వం సహాయం చేస్తుందని టాస్ వార్తాసంస్థ ప్రకటించింది

సైప్రస్ ప్రభుత్వమూ అధ్యక్షుడు మకారియోసూ సైనికసహాయంకొరకై సోవియట్‌కు చేసిన విజ్ఞప్తికి జవాబుగా సోవియట్‌ప్రభుత్వం పై ప్రకటన చేసిందని టాస్ తెలియజేసింది

టాస్ పుదహరించిన సోవియట్ ప్రకటనలో ఈ క్రింది విధంగా వుంది:

సైప్రస్ భూ భాగంపై విదేశీ దండయాత్ర సాగే సమయంలో సైప్రస్ స్వేచ్ఛా స్వాతంత్ర్యాల రక్షణకు సోవియట్ యూనియన్ తప్పనిసరిగా సహాయం చేస్తుంది.

ఈ సమస్యపై వెంటనే సంప్రదింపులు ప్రారంభించడానికి సోవియట్ యూనియన్ సిద్ధంగా వుంది.

సైప్రస్‌లోని గ్రీక్ టర్కీ జాతుల ఉభయుల ప్రయోజనాలకు సైప్రస్ రిపబ్లిక్ స్వాతంత్ర్య సార్వభౌమాధికారాల రక్షణ ప్రయోజనాలకూ అనుగుణంగా శాంతియుతంగా ఈ సమస్యను పరిష్కరించడానికి సోవియట్ తన కృషిని కొనసాగిస్తుంది.

అయితే పరిణామాలు మరోకనిడలగా సంతరించి పరిస్థితి విషమించి సైప్రస్ భూభాగంపై దండయాత్ర జరిగే సమయంలో సోవియట్ చూస్తూ వూరుకోదు అని ఈ ప్రకటన హెచ్చరించింది

సైప్రస్ పరిస్థితి చాలా మెరుగు

యూథాంట్ అభిప్రాయం

న్యూయార్క్ ఆగస్టు 15

సైప్రస్ పరిస్థితి చాలాబాగుపడినట్లు తనకు తెలిసినదనీ అదనపు సైన్యాలు కావలసి రావచ్చునని యుథాంట్ కోరినట్లు బ రా స ప్రతినిధి ఒకరు చెప్పారు అది అభిప్రాయం

జనరల్ తిమ్మయ్యను మందలించడం అసత్యం

బరాస ఆగస్టు 14

సైప్రస్‌లోని గ్రీకు జాతి నాయకులను విమర్శించినందుకు కాంతి సైన్యాధ్యక్షుడు జనరల్ తిమ్మయ్యను కార్యదర్శి యూథాంట్ మందలించారన్న వార్త నిజంకాదని బరాస కార్యాలయం నిరాకరించింది.

వచ్చిన రిపోర్టులను బట్టి బ రా స కార్యదర్శి యు థాంట్ చెప్పారు

ఇదివరలో సైప్రస్‌కు సేనలను పంపిన దేశాలనే ఇంకా అదనపు సైన్యాలు కావలసి రావచ్చునని యుథాంట్ కోరినట్లు బ రా స ప్రతినిధి ఒకరు చెప్పారు అది అభిప్రాయం తెలుసుకునేందుకు అడగడమే గాని పేరుకాదని ఆయన అన్నారు

సైప్రస్ సైన్యాధిపతి జనరల్ తిమ్మయ్య అదనపు దళాలు కావాలని తాను అడగలేదని చెప్పినట్లు నికోసియానుంచి వార్త

బ్రిటిష్ సేనలు తొలగితే సైప్రస్ తగవు పరిష్కృతి

సోవియట్ ప్రధాని నికిటా కృశ్చేవ్ అభిప్రాయం

లండన్ ఆగస్టు 16

సోవియట్ ప్రధాని నికిటా కృశ్చేవ్ ఒక పత్రికాధిపతితో సంభాషణలో బ్రిటిష్ సేనలు నిష్క్రమిస్తే సైప్రస్ సమస్య పరిష్కారం అవుతుందన్నారు

రాబోయే సంవత్సరంలో అగ్రనాయక సమావేశం జరగడం తన అభిమతమని ఆయన థామ్సన్ పత్రికల యజమాని లార్డు థామ్సన్‌తో చెప్పినట్లుగా నేటి సండే టైమ్సు ప్రకటించింది.

లార్డుథామ్సన్ కజకిస్తాన్‌లో కొత్తగా దున్నిన భూములు చూడడానికి వెళ్ళి నప్పుడు మూడుగంటలసేపు కృశ్చేవ్‌తో ఇంటర్వ్యూ జరిపారు ఆ సందర్భంలో నిరాయుధీకరణను గురించి కృశ్చేవ్ ఇల్లా అన్నారు:

"నిరాయుధీకరణకు ఒప్పందం జరిగి పని ప్రారంభం అయినట్లయితే ఆ నిరిష్ట కార్యక్రమంలో భాగంగా వ్యూహపరమైన స్థావ్ర కలిగిస్తాము ఎవ్వరూ మోసం చేయకుండా నిశిత పరిశీలనకుకూడా ఏర్పాట్లు చేస్తాము"

ఒక ఏడాది క్రితంకన్న ఇప్పుడు ప్రాక్పశ్చిమ సంబంధాలు కొంత దక్కబడ్డాయని ఆయన అన్నారు లాహోస్‌లోనూ అగ్నేయాసియాలోను తనకున్న బాధ్యతలను తగించుకోచూస్తున్నామని కృశ్చేవ్ అన్నారు. 1954 జెనీవాసభ సహాధ్యక్ష పదవికి సోవియటు యూనియను వొప్పుకొడానికగల

(మిగతా 2 వ పేజీలో)

మాస్కోలో భారత స్వాతంత్ర్య దినోత్సవం

వివిధ దేశాల రాజధానీ నగరాలలోకూడా

మాస్కో ఆగస్టు 15

ఆర్థికస్వాతంత్ర్యసంపాదన జాతుస్థ్య విధానాల ప్రాతిపదికపై భారతదేశం పురోభివృద్ధి సాధించడం తన ఆర్థిక విధానాన్ని నిర్మించుకొనడం సోవియట్ ప్రజలకు ఎంతో సంతోషదాయకంగా ఉందని సోవియట్ ప్రముఖ అధ్యాయన వేత్త బాల్ బుషేవిచ్ భారత స్వాతంత్ర్యదినోత్సవ సభలో మాట్లాడుతూ అన్నారు

భారత సోవియట్ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యాన భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ఈ సభ గోర్కీలో జరిగింది

భారత దౌత్రిక పరిశోధకుడు బుషేవిచ్ మాట్లాడుతూ రెండు దేశాలమధ్య స్వాతంత్ర్య దినోత్సవాలను జరుపుకొనడానికి మాత్రమే నిజమైన స్నేహ పరిమితం కాదని అన్నారు ఎప్పుడు ఒక దేశం యొక్క స్నేహ హస్తం కావలసి ఉ టుందో అప్పుడు ఒక దేశం తన హస్తాన్ని అందించడం ద్వారానే ఆ దేశాల మధ్య మైత్రి ఏర్పడుతుందన్నారు సోవియట్ తదితర సోషలిస్టు దేశాలు భారతదేశానికి అందించిన స్నేహహస్తం ఇటువంటి దే నన్నారు భారతదేశ ఆర్థిక స్వాతంత్ర్యం సంపాదించడం కోసం ఈ దేశాలు నిస్వార్థ సహాయం చేస్తున్నాయని అన్నారు

ప్రభుత్వరంగం భారీపరిశ్రమల నిర్మాణానికి సోవియటు సహాయం చేస్తూందనీ ఇండు వలన దేశీయ విదేశీయ గుత్త పెట్టుబడి దారులను నిరోధించడానికి భారతదేశానికి వీలు కలుగుతుందన్నారు గుత్త పెట్టుబడిదారీ దేశాలు ఎన్ని షరతులను భారతదేశంపై విధించలేనని అయితే భారతదేశ ఆర్థికాభివృద్ధిని ఆటంకపరచడానికి తాము ముడి సరకులు సరఫరా చేసే విధంగా అట్టిపెట్టడానికి ఈ దేశాలు ఇంకా ప్రయత్నిస్తూనే ఉన్నాయని అన్నారు

భారత దేశం అనుసరించుతున్న జాతి తాటస్థ్య విధానాలను భారతదేశం అనుసరించుతున్నందుకు నెహ్రూ సాంప్రదాయాలను కొనసాగిందదలచినందుకు సోవియట్ ప్రజలుఆనందం ఎయుతున్నారని అన్నారు భారత దేశం ఈ మారం గుండా వయవించుకుండా ప్రక్కను నెట్టివేయాలని చూసేశక్తులు ఉన్నాయనీ కాని భారత ప్రజలు ఈ శక్తులను నిరోధిస్తారని అన్నారు

ఉత్తర వియత్నాములో అమెరికా దర్యాప్తు పై పైప్రస్‌లో టర్కీ దర్యలపట్ల భారత ప్రజలు ఇప్పటికే తమ ఆగ్రహాన్ని వెలిబుచ్చారని అన్నారు

భారత రాయబారి శ్రీ టి ఎన్ కౌల్ మాట్లాడుతూ భారతదేశానికి సోవియట్ యిచ్చే ఆర్థిక సాహాయంకంటే ఉభయ దేశాల మధ్య స్నేహహృదయస్వర గౌరవాలే ప్రధానమైనవని అన్నారు. ఈ ఉభయ దేశాల మధ్య నిజమైన మైత్రి ప్రమాద శాంతిని దృఢతరం చేస్తుందన్నారు

కాశ్మీర్ సమస్యపై భారతదేశాన్ని సోవియట్ బలపరచుతున్నందుకు శ్రీ కౌల్ అభినందించారు ఇది భారత ప్రజలను సంతోషపూరితులనుచేసిందనీ ఇటువంటి మిత్రదేశాన్ని యిరుగు పొరుగు దేశంగా కల్గిఉన్నందుకు

(మిగతా 4 వ పేజీలో)

వాడవాడలా వైభవోపేతంగా స్వాతంత్ర్యదినోత్సవం

న్యూఢిల్లీ ఆగస్టు 15

దేశం నలుమూలలా 17 వ స్వాతంత్ర్య వార్షికోత్సవం ఆనందోత్సాహాలమధ్య వైభవంగా జరిగింది

అనేకవోట్ల కుండపోతగా వర్షం కురుస్తున్నప్పటికీ జాతీయపతాక ఆవిష్కరణను ఆయా ప్రాంతాలలోను రాష్ట్రాల రాజధానులలోను భారత రాజధానిలోను లక్షలాది ప్రజలు తిలకించారు

ఢిల్లీలోని ఎర్రకోటవద్ద ప్రధాని శ్రీ శాస్త్రి ప్రసంగిస్తూన్నంతసేపు ఆ మైదానంలో బారులు తీరిన ప్రజలు ఎంతగా వర్షంకురుస్తున్నప్పటికీ చలించకుండా ఆ ఉపన్యాసాన్ని ఆలంకించారు శ్రీ శాస్త్రి 30 నిమిషాలపాటు ప్రసంగించిన అనంతరం, జైహింద్ నినాదం ఇవ్వగానే ఆ వేలాదిప్రజానీకంచే ఒక్కసారిగా దిక్కులు పిక్కటిల్లేలా జైహింద్ నినాదం మారుమ్రోగింది

రాష్ట్రాల రాజధానులలో స్వాతంత్ర్యవార్షికోత్సవ సందర్భంలో జరిగిన ఉత్సవాలకు గవర్నరులు ముఖ్యమంత్రులు అధ్యక్షత వహించారు వివిధప్రాంతాలలో పిల్లల కార్యక్రమం వైభవోపేతంగాజరిగింది హాస్పటల్స్‌లో ఉన్న రోగులకు ఈ సందర్భంగాపళ్ళు పూలు పంచిపెట్టారు

కాశ్మీరు రాజధాని శ్రీనగర్‌లో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భనలను వేలాది మహిళలతో సహా 50 వేల మంది ప్రజలు తిలకించారు

కాన్పు ఎగురవేసారు

కేరళలో

ఎర్నాకులంలో నావికా దళం, సాయుధ పోలీసులు హోంగార్డులు, సమర్పించిన వందనాన్ని జిల్లా కలెక్టరు శ్రీ పి పి గోపాలన్ నాయర్ స్వీకరించారు

కాలికట్‌లో జిలా కలెక్టరు మాక్యూ త్రియాదులోరాష్ట్రనటశేషమంత్రిమన్నాంబు క్విలన్‌జిల్లా కలెక్టరు నీరియాక్ కొట్టాయం జిల్లాకలెక్టరు మురళీధరన్ అలెప్పీలో పబ్లిక్‌వర్క్సుమంత్రి

(మిగతా 2 వ పేజీలో)

కాంగోకు మరికొన్ని అమెరికా సైనిక విమానాల చేరవేత

వాషింగ్టన్ ఆగస్టు 14

కాంగోకు అమెరికా సైనిక సహాయాన్ని విస్తరింపజేస్తూవుందని అమెరికా అధికారవర్గాలవారు ప్రకటించారు ఈ విధంగా భారీయెత్తున సైనిక సహాయం పేరుతో అమెరికా

కలకత్తాలో 2500 మంది నిరసన ప్రదర్శన

కలకత్తా ఆగస్టు 15

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ప్రతిపక్షాలు జరిపిన ప్రదర్శనలు సభలలో ప్రభుత్వ ఆహార విధానాన్ని కఠినంగా విమర్శించారు

దంటిపిల్లలను ఎత్తుకొన్న అనేకమంది స్త్రీలతోసహా 2500 మంది రాజభవన్‌వద్దకు పూరేగింపుగా వెళ్ళి అధిక ధరలను ఆహార కర్తీని నిరసిస్తూ గవర్నరు శ్రీమతి పద్మజా నాయుడుకు ఒక మెమొరాండం ఇచ్చారు.

సోషలిస్టు యూనిటీ కేంద్రం ఆధ్వర్యాన ఈ ఊరేగింపు జరిగింది రాజభవన్ సమీపంలోకి పూరేగింపు రాగానే ఉన్న 144 వ సెక్షన్ ఉత్తర్వు అమలు జరిగే ప్రాంతం గనుక ముందుకు రాకుండా పోలీసులు నిలిపివేశారు ప్రభుత్వం తనమెతకవిధానంవలన అక్రమచర్యలు దారులు దొంగ వర్తకులు, ఆహారాన్ని కర్తీ చేస్తున్నవారు మరింత అక్రమార్జనకు, సంపన్న వ్యతిరేక కర్తలకు పాల్పడుతున్నారని వీరు తమ మెమొరాండంలో తెలియజేశారు. ఈ సంపన్న వ్యతిరేక కర్తలపై కఠిన చర్యలను తీసుకోవాలని కోరారు

రివలూ పనరీ సోషలిస్టుపార్టీ కూడా స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రజల అసమ్మతి దినంగా జరిపింది

తిండి యిల్లు విద్యా వైద్యాలని అవినీతి, లంచగొండితనం అక్రమ పక్షపాతాన్ని నిర్మూలించాలనీ ఉత్తర కలకత్తాలో జరిగిన సభలో కోరారు అతరువాత 1000 మందితో ఒక పూరేగింపు జరిగింది

సంయుక్త సోషలిస్టుపార్టీవారుస్వాతంత్ర్య దినోత్సవాన్ని కరవు దినోత్సవంగా జరిపారు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రజలు పాల్గొనవద్దని విజ్ఞప్తి చేశారు

అఖిల భారత హిందూమహాసభ జనాభా మార్పిడి" ఆందోళనను నేడు ప్రారంభించింది, పాకిస్తాన్ - భారత దేశాలమధ్య వివాదాల శాశ్వత పరిష్కారానికిజనాభా మార్పిడి ప్రభుత్వ స్థాయిలో జరుపాలని వీరుకోరారు

విశాలాంధ్ర

ప్రణాళికకు ప్రాణమయిన భారీ పరిశ్రమల వాయిదా

చౌవు కబురు చల్లగా చెప్పారు శ్రీ శాస్త్రి దేశం నేడెదుర్కొంటున్న సంక్షోభం దృష్ట్యా ప్రభుత్వ రంగంలో కొత్తభారీపరిశ్రమలనిర్మాణాన్ని వాయిదా వేయాలని కేంద్ర మంత్రులకు అన్ని రాష్ట్రాల ముఖ్య మంత్రులకు సూచించారు ప్రధాని పనుపున ఈ సమస్యను పరిశీలించి ప్రతిపాదనలు చేయడానికై ఆర్థిక మంత్రి ప్రణాళికాసంఘ ఉపాధ్యక్షుడు శ్రీ అశోకమెహతా సమావేశమవుతున్నారు

ప్రభుత్వ రంగంలోభారీపరిశ్రమల స్థాపన మన ప్రణాళికకు ప్రాణం దేశాన్ని ఆర్థిక పరాధీనత నుండి విముక్తిచేయగల పారిశ్రామికీకరణకు ప్రధాన సాధనం పారిశ్రామిక విధానంపై పార్లమెంటు 1956 లో ఆమోదించిన తీర్మానం ఉద్ఘాటిస్తున్నదిదే

దారిద్ర్యానికి వ్యతిరేకంగా మనం పోగించే యుద్ధంలో భారీ పరిశ్రమల స్థాపన మన వ్యూహంలో భాగమని గుర్తించాలి అలా కాని పక్షంలో మనం సదా విదేశాలపై ఆధారపడవలసి వుంటుంది అని కీర్తిశేషులు జవహర్లాల్ నెహ్రూ కైరూర్ కాంగ్రెస్ మహాసభలో ఉద్ఘాటించినదీ ఇందుకే

కాని ఆయన గతించి మూడు నెలలైనా కాకమునుపే ఆయన నిర్ణయించిన ఈ విధానానికి శ్రీ శాస్త్రి ప్రభుత్వం స్వస్తి చెప్పకపోయినా వడలింపులు మినహాయింపులు ప్రారంభించిందని అనుమానించవలసి వస్తున్నది

ప్రభుత్వరంగంలో భారీ పరిశ్రమల నిర్మాణానికి ప్రతము శత్రువులు సామ్రాజ్య వాదులు దేశంలోని గుత్తపెట్టుబడిదారులూ వారి రాజకీయ ప్రతినిధులు జనసంఘ్, స్వతంత్ర పార్టీలు ప్రత్యక్షంగాను, కాంగ్రెస్‌లో గుత్తపెట్టుబడిదారీవర్గాల ఏజెంట్లయిన పాటిల్ వంటివారు ప్రచ్ఛన్నంగాను ప్రభుత్వ రంగంపై దాడిచేస్తూన్న విషయం అందరికీ తెలుసు

ధరల పెరుగుదలవల్ల దేశంలో ఏర్పడిన సంక్షోభాన్ని అవకాశంగా తీసుకొని ప్రభుత్వరంగంలో భారీ పరిశ్రమల నిర్మాణాన్ని వాయిదా వేయించేందుకు ఈ వర్గాల నుండి వత్తిడి ఎక్కువవుతున్నది

ప్రధాని శాస్త్రినిర్ణయం ఈ ఒత్తిడికి ప్రభుత్వం లొంగిన ఫలితమా అని సందేహించవలసి వస్తున్నది

శ్రీ శాస్త్రి చేసిన సూచన వెలువడి వెలువడుటంతోటే గుత్తపెట్టుబడిదారీవర్గాల బాకాలు హర్షం ప్రకటించాయి ప్రభుత్వానికి ఇప్పటికైనా జ్ఞానోదయం కావటం శుభసూచకమ"ని ఎక్స్‌ప్రెస్ 'టైమ్స్ ఆఫ్ ఇండియా హిందూ' తమ సంపాదకీయ వ్యాసాలలో వ్యాఖ్యానించాయి

ధరలు పెరుగుతున్నమాటవాస్తవం ద్రవ్యోల్బణం క్రుతిమించిన మాటవాస్తవం అయితే దీనికి మందు పారిశ్రామికీకరణకువేస్తున్న పునాదులను ఆపివేయడం కాదు అసలు లోపం పారిశ్రామికీకరణలోలేదు అందుకు ప్రభుత్వం అనుసరించే పద్ధతిలోనే వుంది

అధికారంలో వున్న బూర్జువా వర్గం దేశ పారిశ్రామికీకరణ భారమంతా ప్రజానీకంపై నెట్టి దానివల్ల చేకూరే ఫలితాలను భక్షించేసుకొంటున్నది గుత్తపెట్టుబడులు మెరుపుల్లా పెరిగిపోతున్నవి

ప్రజలపై విపరీతమైన పన్నులు విధించటంద్వారాను లోటు బడ్జెట్ విధానంవల్లను పరిశ్రమలకు అంతరంగికంగా అవసరమయ్యే వనరులను సేకరించడం ఇతర వనరులకు ప్రధానంగా పాశ్చాత్య పెట్టుబడిదారులపైన ఆధారపడటం ప్రభుత్వం అనుసరిస్తున్న పద్ధతి ఇందువల్ల ఒకవైపు ప్రజల కొనుగోలు శక్తి మరింత తగ్గిపోవడం మరో వైపు ద్రవ్యోల్బణంవల్ల ధరలు విపరీతంగా పెరగడం జరుగుతున్నది

ధరల పెరుగుదలతో ప్రణాళికా వ్యయం పెరుగుతుంది ఇది పరోక్షంగా నిరసించిన ప్రజలపై మళ్ళీ ఈ వ్యయభారాన్ని నెట్టక తప్పదు ఫలితంగా ప్రణాళికలను కుదించుకోవడమో లేక ప్రజలను మరింత పీడించడమో తప్ప ప్రభుత్వానికి వేరుమార్గం కనిపించడంలేదు

ప్రణాళికలను అమలు జరపడం ప్రారంభ మయినప్పటి నుండి ఈ రెండూ జరుగుతున్నాయి

ద్వితీయ ప్రణాళికను దాని మూలాంశాలను కుదించారు అనికూడా పూర్తిగా అమలు జరపడం అసాధ్యమని కనిపించగా కొన్ని తృతీయప్రణాళికకు వాయిదావేశారు

తృతీయప్రణాళికలో మూడేళ్లుగడిచాయి ప్రణాళికా మధ్యంతర పునఃపరిశీలనకూడ జరిగింది ప్రణాళికా ఉద్దేశ్యాలు నెరవేరవని తేలింది అనుకొన్నప్రకారం దేశాదాయం ముప్పైశాతం కాక 20 శాతం మాత్రమే పెరగగలదని ఇప్పటి అంచనా కొన్ని భారీ పరిశ్రమల వాయిదాతో ఇదికూడా అసాధ్యమయ్యే పరిస్థితి ఏర్పడింది

ఈ విషవలయాన్ని ఛేదించి దేశ పారిశ్రామికీకరణకు అవసరమయిన వనరులను సేకరించలేమా ?

భారీపరిశ్రమల నిర్మాణం వాయిదా వేయకుండానే పారిశ్రామిక వ్యవసాయ రంగాలలో ఉత్పత్తిని పెంచి ద్రవ్యోల్బణాన్ని అరికట్టలేమా?

ఇవన్నీ సాధ్యమే సామ్రాజ్యవాదులకు గుత్తపెట్టుబడిదారీ వర్గాలకు అనుకూలమైన ప్రభుత్వ విధానాలు మారితే ముమ్మాటికీ సాధ్యమే

బ్యాంకులను ఎగుమతి దిగుమతి వ్యాపారం నూనె తేయాకు పరిశ్రమలను జాతీయం చేయడం పరిశ్రమల లాభాలపై పరిమితి విధించడం నిజమైన వ్యవసాయ సంస్కరణలను అమలుజరపటం రాజభరణాలను రద్దుచేయటం భూస్వాములకు ఇస్తున్న నష్టపరిహారం వాయిదా వేయటం కోటీశ్వరులు ఎగవేస్తున్న అదాయపు పన్నులను వసూలు చేయడం, మద్య నిషేధాన్ని రద్దు చేయటం మొదలగు చర్యలద్వారా ఇదినుసాధ్యం అయితే ఈమార్గం చేపట్టడానికిప్రభుత్వంనిరాకరిస్తున్నది

పైపెచ్చుతమపెట్టుబడిపై విపరీత లాభాలు గుంజడంద్వారా అసమాన వ్యాపారంద్వారా దేశాన్ని కొల్లగొట్టే సామ్రాజ్యవాదులకు మరిన్ని సౌకర్యాలు కల్పించడానికేప్రభుత్వం పూనుకొన్నది

పారిశ్రామిక విధాన తీర్మానానికి విరుద్ధంగా ప్రభుత్వ పరిశ్రమలలో విదేశీ పెట్టుబడి దారులను భాగస్వాములుగా చేస్తున్నది

ప్రభుత్వ పరిశ్రమల స్థాపనకు తోడ్పడవలసిన స్టేట్ బ్యాంకూ జీవితబీమా కార్పొరేషన్ వంటి ప్రభుత్వ సంస్థలుకూడా తమవనరులను గుత్తపెట్టుబడిదారుల చేతుల్లో పెడుతున్నాయి ఉత్పత్తికి తోడ్పడవలసిన కోట్లాది డబ్బు చట్టవ్యాపారానికి జీవితావసరాలను చేజిక్కించుకొని ధరలుపెంచి ప్రజలను కొల్లగొట్టే గుత్తాధిపతుల సంపద్వృద్ధికే చర్యలకూ వ్యయమై పోతున్నాయి

దేశ పారిశ్రామికీకరణకు ప్రతిబంధకంగా వున్న ముఖ్యాంశాలలో ప్రత్యేకంగా పేర్కొనదగినది వెనుకబడిన మన వ్యవసాయం వ్యవసాయాభివృద్ధికిప్రాతిపదిక దున్నేవానికి భూమి నిస్వగల వ్యవసాయ సంస్కరణలు కనుకాల గరిష్ట పరిమితి విధింపుద్వారా సిగులు తేలిన భూమిని భూమిలేని పేదలకు పంచిన ఉదాహరణ ఇంతవరకు దేశంలో లేదంటే ఈ సంస్కరణల నిజస్వరూపం స్పష్టమవుతుంది కాబట్టే వందలాదికోట్లుఖర్చుపెట్టినా ఎక్కడ చేసినగొంగడి అక్కడే వున్నట్లుగా వుంది మన వ్యవసాయోత్పత్తి

ప్రస్తుత ప్రణాళికలో ప్రభుత్వ రంగంలో నెలకొల్పదలచిన భారీ పరిశ్రమలను సద్యః ఫలితాలివ్వనే సాకుపెట్టి ప్రభుత్వం వాయిదా వేయరాదు సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి మార్గమది కానే కాదు అలా చేయటం సంక్షోభాన్ని అవకాశంగా తీసుకొని తమపబ్బంగడుపుకోదలచిన గుత్తపెట్టుబడిదారుల, సామ్రాజ్యవాదుల ఒత్తిడికి లొంగిపోవడమే జాతి ఆమోదించిన విధానాలకు తిలోదకాలివ్వటమే

దేశంలో గ్రామదారిద్ర్యమానికి తూరం ఇవ్వడానికై ప్రణాళికా సంఘం సమూనా గ్రామదాన బిల్లును తయారుచేసింది.

మధ్య ప్రదేశ్‌లో పత్తిమిల్లు మూసివేత

మేనేజిమెంటు అక్రమచర్య

రాయపూర్ ఆగస్టు 14

ఇక్కడికి సమీపంలోవున్న రాజ్ నందగామ్‌లోని బెంగాల్ నాగపూర్ పత్తిమిల్లులను ఇరవధికంగా మూసివేశారు గత రెండు సంవత్సరాలలో ఈ మిల్లులను మూసివేయడం ఇది మూడవసారి

కార్మికుల్లో శిక్షణా రాహిత్యం పెరిగిపోతున్న మూలంగా మిల్లు ఉత్పత్తులు పడిపోయి ఆర్థికంగా నష్టం సంభవిస్తున్నదని అంటూ అందువల్ల ఈ మిల్లును అనిశ్చితంగా మూసివేయడం జరిగిందను ప్రభుత్వం ఎయ్ మించిన మిలు కంట్రోలు ప్రకటించారు

కార్మికుల నిరసన

ఈ మిల్లును మూసివేసిన మేనేజిమెంటు అక్రమ చర్యను కార్మిక ప్రతినిధి ఒకరు నిరసించారు ఆదనపు కూలీ యివ్వకుండానే అదనపు పని చేయవలసినదిగా మేనేజిమెంటు కార్మికులను ఆజ్ఞాపించిందనికూడా ఆయన తెలియజేశారు ఈ మిల్లు నిర్వహణలో మేనేజిమెంటు అవకతవకలే మిల్లు మూత పడడానికి కారణమని చెప్పారు

మొదటిసారిగా 1 62 డిసెంబరులో యీ మిల్లును అధికారులు ఏర్పరిచి దంటూ అప్పటి ప్రయివెటు మేనేజిమెంటు మూసివేసింది.

ఒక సంవత్సరం తర్వాత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం కల్పించుకొని మిల్లునిర్వహణకు ఒక కంట్రోలర్‌ను నియమించి మిల్లును తిరిగి ప్రారంభించాయి

కొన్ని నెలలక్రితం ఈ మిల్లు తిరిగిమూసివేస్తూ కార్మికుల్లో శిక్షణాలూహిత్యం పెరిగిందని ఆరోపించారు మరల అదే ఆరోపణపై నిన్న తిరిగి మూడవసారి మూసివేశారు.

వలసనిర్మూలన, శాంతి సాధనలకై భారత దేశకృషి: సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ సందేశం

న్యూఢిల్లీ ఆగస్టు 14

భారత - సోవియట్ దేశాల మధ్య దినదినవృద్ధి పొందుతున్న స్నేహ సహకారాలు సంబంధాలపట్ల ఎంతో హర్షాన్ని వెలిబుచ్చుతూ ఇవి మరింతగా బలపడతాయని ఆశించుకూ సోవియట్ ప్రధాని నికితాక్రుశ్చేవ్ సోవియట్ భూమి చక్రిక భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఒక సందేశం పంపించారు వలస నిరసిలనా అవశేషాలను తొలగించడానికి ప్రజాస్వామ్య ప్రగతిపథంలో దేశాన్ని అభివృద్ధిచేయడానికి భారతప్రజలు జరుపుతున్న పోరాటాన్ని సోవియటు ప్రజలు హృదయపూర్వకంగా బలపరుస్తున్నారని తెలియజేశారు

వలస నిర్మూలన శాంతి సాధనలకోసం భారతదేశ కృషి భారతదేశం అవలంబించుతున్న తాటస్థ్యం, భిన్న సాంఘిక వ్యవస్థల కలదేశాలశాంతియుత సహజీవన విధానాలను సోవియట్ ప్రధాని అభినందించారు ఈ విధానాలను పెంపొందించి ఎంతో ఉత్తేజపరచిన భారత దేశ ప్రధాని కీర్తిశేషులు ప్రధాని నెహ్రూ భారత దేశానికి ఎంతో కీర్తి ప్రతిష్ఠలుతెచ్చారని ప్రపంచంలో శాంతి స్నేహాలను అభిలషించే అందరి మన్ననలను పొందారని ఆయన అన్నారు.

భారత ప్రధాని శ్రీ శాస్త్రి సందేశం

సోవియట్ భూమికి భారతప్రధాని శ్రీలాల్ బహదూర్‌శాస్త్రి పంపిన సందేశంలో సోవియట్ యూనియన్ గణనీయంగాను ఉత్సాహంగాను యిస్తున్న సహాయానికి భారతదేశం ఎంతో అభినందించుకుంటుందన్నారు

లోక్‌సభ స్పీకరు సర్దార్ హుకుంసింగ్ తమ సందేశంలో భారత సోవియట్ దేశాలు ఒకే రకమైన లక్ష్యాలను కలిగివున్నాయనీ అందుచేతనే ఉభయ దేశాలు ప్రపంచ యుద్ధ నివారణకోసం కలిసి కట్టుగా ప్రయత్నిస్తున్నాయని అన్నారు. తమ అభిప్రాయంలో నిమిత్తులేకుండా సోవియట్ భారతదేశాల వలె సామ్రాజ్యవాదం పెంపొందించుకొనడం నేడు కన్పిస్తున్నదని అన్నారు.

హోమ్‌శాఖామంత్రి శ్రీ నందా ఒక సందేశం యిస్తూ మానవాభ్యుదయంకోసం జాతులమధ్య సఖ్యతను పెంపొందించే నెహ్రూ విధానాన్ని భారతదేశం కొనసాగిస్తుందని అన్నారు సోవియట్‌యూనియన్ భారతదేశాని కిస్తున్న సహాయానికి కృతజ్ఞత తెలియజేశారు. ఇకముందు కూడా ఉభయ దేశాలమధ్య ఆర్థిక సాంస్కృతిక సహకారాలు పెంపొందుతాయని తాను భావించుతున్నట్లు తెలియజేశారు.

తూర్పు జర్మనీ అధ్యక్షుడు వాల్టర్ ఉల్‌బ్రిక్ట్

తూర్పుజర్మనీ అధ్యక్షుడు వాల్టర్ ఉల్‌బ్రిక్ట్ భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు ఒక సందేశం పంపించారు భారతదేశం అనుసరించుతున్న శాంతియుత సహజీవన విధానం మానవకోటికి శాంతిని సమకూర్చడంలో నిర్ణాయక పాత్రను నిర్వహించగలదని నమ్ముతున్నట్లు తెలియజేశారు

తూర్పు జర్మనీ పార్లమెంటు అధ్యక్షుడు ప్రధాని గ్రోటెవాల్ విదేశాంగ మంత్రి లోథరిబోల్జ్ కూడా తమ సందేశాలను పంపించారు.

నేపాల్‌రాజు మహేంద్ర

నేపాల్ రాజు మహేంద్ర భారత దేశ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో సందేశం పంపుతూ ఉభయదేశాల మధ్య సంప్రదాయకంగా వున్న స్నేహ సహకారాలను మరింత బలపర్చుకోవాలని అన్నారు

గోదావరిపై రైలు-రోడ్ వంతెన

అవసరమని విజయనగరం మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం

విజయనగరం ఆగస్టు 14

రాజమండ్రి వద్ద గోదావరి నదిపై రెండవ రోడ్డు రైలు బ్రిడ్జిని నిర్మించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్న రాజమండ్రి పుర పాలక సంఘ తీర్మానాన్ని విజయనగరం పుర పాలక సంఘంవారు, తాముకూడా అమోదిస్తూ తీర్మానించారు

విజయనగరం పురపాలకసంఘ సాధారణ సమావేశం ఆగస్టు 10న వైస్ చైర్మన్ శ్రీ కాకాదేవకీ నందనరావుగారి అధ్యక్షతను జరిగింది.

మూడు హైస్కూళ్ళలోను 9 వ క్లాసునుండి 12 వ క్లాసు వరకు చదువుచున్న విద్యార్థులందరి వద్దనుండి వసూలుచేసిన స్కూలుఫీజులను ప్రభుత్వం వారి ఉత్తరువు మేరకు వాపస్ చేయుటకు అంగీకరిస్తూ తీర్మానించడమైనది

ఇదే సందర్భంలో కంబోస్మెంటు హైస్కూలు హెడ్ మాస్టరు దూసి రామారావుగారు స్పెషల్ ఫీజులుకూడా వసూలుచేసినారని యీ విధంగా వసూలుచేయమని అపేనారు అడిగినారని శ్రీ పిల్లి అప్పలస్వామి నాయుడుగారు అడిగినదానికి అలాంటి ఆదేశం యివ్వలేదని వైస్ చైర్మన్ సమాధానం చెప్పినారు

శ్రీ మద్దిల చిన్నాగారు మాట్లాడుతూ వసూలుచేసిన ఫీజులు తిరిగి యివ్వకుండా యిచ్చివేసినట్లు విద్యార్థులవద్ద నుండి సంతకాలు చేయిస్తున్నారని యిది దారుణ అన్యాయమనీ అన్నారు

పై విషయంలో దర్యాప్తుచేసి పూర్తి సమాచారం విద్యార్థులవద్దనుండి సేకరించుటకుగాను కొంతమంది సభ్యులతో కమిటీని వేయాలని శ్రీ యస్ సూర్యనారాయ శ్రీ పిల్లి అప్పలస్వామి శ్రీ మద్దిల చిన్నాగార్లు వత్తిడి చేసినారు

కొంత చర్చ జరిగిన తరువాత ఈ అంశ మూతోపాటు సభను వాయిదా వేశారు (వి వి)

అనేది భయానకమైన ఎన్నికనం అయితే ఇతరుల మూలంగా ఆ యుద్ధ ఎన్నికనం తప్పని పక్షి అయితే పోరాటం సాగిస్తున్న సైప్రస్ పక్షాన గ్రీసు నిలబడి తీరుతుంది -అన్నారు

సైప్రస్ ప్రజల స్వయం నిర్ణయాధికారాన్ని గ్రీసు సమర్థిస్తుంది అని ఆయన చెప్పారు గ్రీసులో కలియాలనే పుర్వమాన్ని వారిపై రుద్దబోము గ్రీసుతో కలియడం వారి యిష్టం మీద ఆధారపడివుంది

కొలాపురంలోనున్న కేంద్ర ప్రాథమిక పాఠశాల మాజీ జాగీర్దారు భవనంలో అద్దెకు నడుస్తున్నది. దాని పరిస్థితి చాల అధ్వాన్నంగా వుంది. వానాకాలం మంచా దాదాపు నియమోగంగా వుంటున్నది కాబట్టుంది దీనిని సూర్చాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు.

శ్రీ డాంగే విమర్శకు గుజరాత్ ప్రభుత్వం అభ్యంతరం

అహమ్మదాబాద్ ఆగస్టు 14

కమ్యూనిస్టుపార్టీ వైస్ చైర్మన్ శ్రీ ఎస్ ఎ డాంగే గత బుధవారం నాడు బొంబాయిలో ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూచేసిన కొన్ని వ్యాఖ్యానాలకు అర్థ తరం తెలుపుతూ గుజరాత్ ప్రభుత్వం నిన్న పత్రికాప్రకటన చేసింది

గుజరాత్ ప్రభుత్వం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఇలా ఉంది:

ఆగస్టు 5 వ తేదీన అహమ్మదాబాద్‌లో జరిగిన సంఘటనలనుగురించి భారత కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఎస్ ఎ. డాంగే తప్పుడు సమాచారంపై ఆధారపడి ఒక అభిప్రాయాన్ని ఏర్పరచు కొన్నారు అలాంటి అయన సహచరులు జరిపిన దౌర్జన్యాన్ని గురించి అయన పట్టించుకోవటం అసలేదు

అహమ్మదాబాద్‌లో ఆగస్టు 5 వ తేదీన ఉదయం అంతా ప్రశాంతంగానే ఉంది అ తరువాత కంతసేపటికి గస్తీతిరుగుతున్న ఒక పోలీసు కానిస్టేబుల్‌పై కొంతమంది ప్రదర్శకులు దౌర్జన్యం జరిపారు పరిణామంగా పోలీసు తనిఖీయాడు అంతేకాక కొన్ని మిల్లులకుకూడా వీరి దౌర్జన్య కలాపాల వల్ల నష్టం వాటిల్లటంతో కార్మికులను కాపాడే నిమిత్తం పోలీసులు కార్యాచరణకు పూనుకోవలసి వచ్చింది.

144 సెక్షన్ను గుజరాత్ ప్రభుత్వం విధించిందని శ్రీ డాంగే చేసిన ప్రకటన కూడ వాస్తవం కాదు దహనాలు బుటీ కర్మాగారాలు జరిగిన అన తరం ఆగస్టు 6 వ తేదీ అర్ధరాత్రిన ఈ సెక్షన్ను అమలుపరచారు ఆగస్టు 6 వ తేదీ మొత్తం రోజంతటికి 144 సెక్షన్ను విధించలేదు అని ఆ ప్రకటనలో ఉంది

దాన్యం నిల్వల ప్రకటనకు వివిధ రాష్ట్రాల్లో ఉత్తర్వులు

మద్రాసు, ఆగస్టు 15

25 క్వింటాల్సు అంతకు పైబడి ఆహారధాన్యాలు కలిగివున్న వ్యక్తు లందరూ తమ నిల్వలను 15 రోజులలోపల ప్రకటించాలని మద్రాసుప్రభుత్వం నేడొక ఉత్తర్వు జారీచేసింది

నోటీసు జారీచేయడంద్వారా ఏ వ్యక్తివద్ద ఉన్న ధాన్యంగానీ బియ్యంగానీ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవచ్చునని ఈ ఉత్తర్వు తెలియజేస్తూవుంది

ప్రభుత్వం విధించిన పరిమితులకంటె అదనంగాగల ధాన్యం నిల్వలన్నింటినీ నిల్వదారులు ప్రకటి చాలని గుజరాత్ కేరళ అస్సాం రాష్ట్రాల ప్రభుత్వాలు భారత రక్షణ నిబంధనం క్రింద ఇంతకుక్రితమే ఉత్తర్వులు జారీ చేశాయి

గోధుమపిండి

రాష్ట్రంలోని పిండి మిలులు గోధుమ పిండిని సహకార సంస్థలకు స్వాధీనం చేయాలని మద్రాసు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించే గోధుమ కోటాలో నూటికి 50 వంతులు కోత పెట్టినందున వ్యాపారస్థులకూ రొట్టెల తయారీదార్లకూ గోధుమ పిండి సరఫరా చేయడానికి వీలుగా ఈ ఆదేశాన్నిచ్చినదని తెలుస్తూవుంది

దీనికై వ్యాపారులకూ రొట్టెల తయారీదార్లకూ నమోదు కార్డులు జారీచేసి, సహకార సంస్థలనుండి గోధుమ పిండిని తీసుకోవలసిందిగా వారికి తెలియజేయవలసిందిగా ప్రభుత్వం జిల్లా కలెక్టర్లను ఆదేశించింది

రాష్ట్రానికి అవసరాలను తీర్చడానికి గోధుమ పిండి నిల్వలు చాలినంతగా ఉన్నాయని మంత్రి కాన్ని క్రమబద్ధం చేయడం జరుగుతుందని రాష్ట్రానికి సిలోన్నుండియాకాల ప్రతినిధి ఒకరు చెప్పారు

సామాన్య సభ్యులకు ఇతోధిక పాత్ర

కాశ్మీరు జాతీయ మహాసభ పునర్నిర్మాణ లక్ష్యం

శ్రీనగర్ ఆగస్టు 18

జాతీయ మహాసభ కార్యకర్తల సదస్సులో పార్టీ కార్యక్రమాలను ప్రజాస్వామ్యపద్ధతుల్లో నిర్వహించాలని విధానాలను కార్యక్రమాలను రూపొందించుటలో క్రింది స్థాయిల నుండి యెక్కువ చొరవ తీసుకోవాలని వక్తలు ప్రసంగించారు

పార్టీ పునర్నిర్మాణానికై ఉపసంఘం ప్రవేశపెట్టిన నివేదికపై ప్రతినిధులు రాత్రివరకు చర్చలు జరిపారు

రాష్ట్రం లోపలా వెలపలా కుల మత తత్వాలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటం సాగించవలసిన అవశ్యకతను గురించి జాతీయ మహాసభ కార్యకర్తల సదస్సులో ప్రతినిధులు చర్చలలో పాల్గొంటూ ప్రసంగించారు

పార్టీలో అప్రతిష్టపాలైన శక్తులు మరల ప్రవేశించటానికి చేస్తున్న ప్రయత్నాలపట్ల ప్రతినిధులు అందోళన వ్యక్తపరిచారు. అలాంటి శక్తులు పార్టీలో ప్రవేశించకుండా నిరోధించేందుకు తీసికోదగు చర్యలను ప్రతినిధులు సూచించారు.

ఈ సదస్సులో జరుగుతున్న నిర్ణయాలను వివరించేందుకు ముందుకు తీసికొని పోయేందుకు జిల్లాల స్థాయిలో సదస్సులను జరపాలని ప్రతినిధులు సూచించారు.

జనసంఘ్, స్వతంత్రపార్టీలవంటి మితవాద పార్టీలమైత్రి జాతీయ మహాసభకు ఉండవలసిన సంబంధాలను గురించి వృత్తంగా ప్రకటించడంలో ప్రతినిధులు సూచించారు. వేదికలో ఈ ఎదస్సు ముగిసింది.

వాడవాడలా స్వాతంత్ర్య దినోత్సవం

(మిగతా)

శ్రీ ఉమర్‌లోయా గారలు జాతీయ పతాకాలను ఎగురవేశారు

17 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా తిరువనంతపురంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ శంకర్ ప్రసంగిస్తూ స్వాతంత్ర్యానంతరం అనేక సమస్యలను పరిష్కరించుకొనగలిగామని అదేవిధంగా నేడు దేశంలో ఎదుర్కొంటున్న ఆహార సమస్యకూడా త్వరలోనే పరిష్కరించుకోగలమనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు

జాతీయ పతాకాన్ని శ్రీ శంకర్ ఎగురవేసిన తరువాత పోలీసు కవాతు ప్రదర్శనను తిలకించారు

మైసూరులో

స్థానిక మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యాన జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో మైసూరు రాష్ట్ర మంత్రి పుట్టస్వామి పాల్గొన్నారు పోలీసు వందనాన్ని ఆయన స్వీకరించారు

బెంగుళూరులో రాష్ట్ర గవర్నరు జనరల్ శ్రీ నగేష్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు తరువాత పోలీసు వందనాన్ని స్వీకరించారు నేడు బెంగుళూరులో జరిగిన ఉత్సవం ఎట్టి పటాటోపంగాని ఆడంబరం గాని లేకుండా జరగటం ప్రశ్యేకత

రాజస్థాన్‌లో

రాజస్థాన్ గవర్నరు శ్రీ సంపూర్ణానంద్ జయపూర్‌లోనేటిఉదయంరాష్ట్ర సెక్రటేరియట్ భవనాలపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్యదినోత్సవ విన్యాసాలనుతిలకించారు వేలాదిప్రజలు తిలకించారు

తిలకత్తాలో ఖైదీల విడుదల

స్వాతంత్ర్యదినోత్సవసందర్భంగా బెంగాల్ రాష్ట్రంలో వివిధ జైళ్ళ నుండి 1900 మంది ఖైదీలను విడుదలచేశారు. మరో 5 వేలమంది ఖైదీలకు శిక్షలు తగ్గించారు.

గాంధిమార్గ్‌వద్ద రాష్ట్ర గవర్నరు పద్మజా నాయుడు పుష్పగుచ్ఛాలను ఉంచారు.

చండీఘర్‌లో

పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రామ్‌కిషన్ డిపోలో జాతీయపతాకాన్ని ఎగురవేశారు. వర్షం కురుస్తున్నప్పటికీ పోలీసులు ఎన్ సి సి విద్యార్థులు కవాతును ముఖ్యమంత్రి తిలకించారు

ఒరిస్సాలో

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ నీలమణి రౌత్‌రాయ్ కటక్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

భువనేశ్వర్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బిరేన్ మిత్రా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు మిలిటరీ పోలీసు పాయుధ పోలీసు ఫైర్ సర్వీసు హోంగార్డులు, ఎన్ సి సి విద్యార్థులు సమర్పించిన వందనాన్ని ఆయన స్వీకరించారు

బొంబాయిలో

దేశ సమైక్యతను కాపాడగలమని దేశ ప్రజానీకం దీక్షపూనాలని మహారాష్ట్ర గవర్నరు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేడు బొంబాయిలో ఉద్గాటించారు.

జాతీయ పతాకాన్ని ఆమె ఎగురవేసిన తరువాత జరిగిన పెద్ద సభలో ఆమె ప్రసంగిస్తూ జీవిత పరిస్థితులను మెరుగుపరచటానికి అందరూ కృషి చేయాలని ఆమె అన్నారు

నగర పోలీసు సమర్పించిన వందనాన్ని శ్రీమతి పండిట్ స్వీకరించారు

విజయవాడలో

విజయవాడ ఆగస్టు 15

విజయవాడలో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో అన్ని కాలేజీలలోను పాఠశాలలోను ఇన్డోరియల్ స్కూళ్ళలోను ప్రభుత్వ కార్యాలయాలలోను జాతీయ పతాకాలను ఎగురవేశారు ఎన్ సి సి పెరేడుకూడా జరిగాయి సిటీబస్‌లను జాతీయ పతాకాలతో అలంకరించారు దుకాణాలు వీధులు తోరణాలతో పతాకాలతో అలంకరితమయ్యాయి కాంగ్రెస్ తరపున పట్టణంలో పూరేగింపు జరిగింది

విశాలాంధ్ర కార్యాలయంలో

విశాలాంధ్ర విశ్రాన సమితి కార్యాలయంలో జాతీయ జండాను శ్రీ మహీధర రామమోహనరావు ప్రతిష్ఠించారు. ఈ సందర్భంలో రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ కమ్మారెడ్డి సత్యనారాయణగారు మాట్లాడుతూ భారతీయ జాతి ఆశేష త్యాగాలతో సాధించుకొన్న ఈ స్వాతంత్ర్యాన్ని ఏ కొద్దమందికో గాక ప్రజలందరికీ చెందేదిగా రూపొందించుకోవాలని అన్నారు. 17 సంవత్సరాల స్వాతంత్ర్యలో అహార కొరత అధిక ధరలు ఆర్థిక అసమానత్వము పెరిగి సామాన్య ప్రజలు దుర్భర జీవితాలను అనుభవించుతున్నారనీ ప్రభుత్వం నే దనుసరించుతున్న ప్రజా వ్యతిరేక విధానాలే ఇందుకు కారణమనీ అందుచే ఈ విధానాలను మార్చేటట్లు అభివృద్ధి కామాలు అందరూ ఐక్యంగా కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు

శ్రీ విద్యానికేతన్‌లో

స్థానిక శ్రీ విద్యానికేతన్‌లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఉత్సాహంతో జరిపారు.

రాష్ట్ర కమ్యూనిస్టు కార్యాలయంలో

హైదరాబాద్‌లోని రాష్ట్ర కమ్యూనిస్టు కార్యాలయంలో రాష్ట్ర కమ్యూనిస్టునాయకులు శ్రీ బద్దం ఎల్లారెడ్డిగారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు

మాచవరంలో

17 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో (విజయవాడ) మాచవరం మునిసిపల్ ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు ఊరేగింపు జరిపారు

శ్రీ తురిమెల్లి గోవరాజారావు అధ్యక్షత వహించగా శ్రీ మరీడు రామకోటయ్య గారు జాతీయ పతాకావిష్కరణ గావించారు. శ్రీ వణుకూరు సుబ్బారావు (అడ్వొకేట్) గారు స్వాతంత్ర్య దినోత్సవమును గూర్చి ఉపన్యసించారు.

అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బి లక్ష్మీపతిరాజాగారు పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు జనగణమనతో కార్యక్రమం జయప్రదంగా ముగిసింది

ఉత్తర ప్రదేశ్‌లో

బాల్యదశలోఉన్న ప్రజాస్వామ్యాన్ని పటిష్టతరం చేసుకునేందుకు తమ జీవిత పరిస్థితి మెరుగుపరచుకునేందుకు కనీసం ప్రతిరోజూ ప్రతి ఒక్కరూ కనీ గంటలైనా పనిచేయాలని ఉత్తరప్రదేశ్ గవర్నరు శ్రీ విశ్వనాథదాస్ నేడు లక్నోలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ఉద్బోధించారు.

బీహారులో

పాట్నాలోని గాంధిమైదానంలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పైనికులు పోలీసులు సమర్పించే వందనాన్ని తిలకించేందుకు వేలాది ప్రజానీకం గుమిగూడారు

బీహారు ముఖ్యమంత్రి శ్రీ కె బి సాహి

ఆఫ్రికన్ నాయకుల నిర్బంధం అక్రమమని దక్షిణ రొడీషియా హైకోర్టుతీర్పు : న్యాయస్థానంపట్ల ప్రభుత్వ తూష్ణీభావం

కాలిస్బరీ దక్షిణ రొడీషియా ఆగస్టు 13

దక్షిణ రొడీషియా ఆఫ్రికా జాతీయ నాయకులు జోషువా కోమో మరి 75 మందిని ప్రభుత్వం నిర్బంధంలో ఉంచడం అక్రమమనీ వీరిని విడుదల చేయాలని హైకోర్టు అప్పెలేట్ డివిజన్ నేడు తీర్పు యిచ్చింది.

కాని దక్షిణ రొడీషియా ప్రభుత్వం ఈ తీర్పును పక్కకు నెట్టి తమ విరంకుశాధికారాలతో కోమో తదితరుల నిర్బంధాన్ని కొనసాగించేటా త్తు త్తువ్వలను వెన్నంటనేటారీచేశారు

కోర్టు తీర్పును గడ్డిపరకవలె త్రోసివేసిన ప్రభుత్వ చర్యపై నిప్పు ధ లో ఉన్న దక్షిణ రొడీషియా జాతీయోద్యమ నాయకుడు జోషువా కోమో ఒక రేడియో ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించుతూ మేము ఈ ఉత్తువు గురించి ఏమీ ఆశ్చర్యంగు చెందలేదు ఇటువంటి దేదో జరుగుతుందనే మేము అనుకుంటూ ఉన్నాము అని అన్నాడు. ప్రజలందరినీ నమోషముగా ఉత్సాహంగా ఉండమని చెప్పండి. మనం ఐక్యంగాను కృతనిశ్చయ పైనుంటే మనం విజయం సాధించి తీరుతాము.

అరబ్ ఉమ్మడి మార్కెట్ ఏర్పాటు

కైరో ఆగస్టు 14

అరబ్బు ఉమ్మడి మార్కెట్టును ప్రారంభిస్తూ ఈజిప్టు ఇరాక్ కువాయిత్, జోర్డాన్ సిరియా ప్రభుత్వ ప్రతినిధులు ఒక ఒప్పందంపై సంతకాలుచేశారు ఈమార్కెట్టు వచ్చే సంవత్సరం జనవరి 1 నుండిఅమలులోకి వస్తుంది

ఈ ఉమ్మడి మార్కెట్టు మూలంగాసభ్యదేశాల మధ్య డబ్బు పరుకులు స్వేచ్ఛగా రవాణా జరిగే అవకాశం ఏర్పడుతుంది.

సభ్యదేశాల మధ్య స్వేచ్ఛగా రాకపోకలు, వలసరవాణాలకు అవకాశం వుంటుంది.

స్థానిక విదేశీ ఉత్పత్తులకు సంబంధించి స్వేచ్ఛగా వాణిజ్య మార్పిడి జరుగుతుంది.

తామ కోరినచోట నివాసం ఏర్పరుచుకోవటానికి ఉద్యోగాలు చేసుకోవటానికి, వర్తకం మున్నగు ఆర్థిక కార్యకలాపాలు చేసుకోవటానికి స్వేచ్ఛగా వీలుకలుగుతుంది. రేవులను విమానాశ్రయాలను స్వేచ్ఛగా సభ్యదేశాలు వినియోగించు కొనవచ్చు

ఈ సంవత్సరం ఏప్రిల్ 30 వ తేదీనుండి అమలోకి వచ్చిన అరబ్బు ఆర్థిక ఐక్యతా ఒప్పందంపై సంతకాలుచేసి ధృవపరిచిన దేశాలు మాత్రమే ఈ మార్కెట్టు సభ్యులుగా వున్నారుని ఈ పత్రిక తెలియ జేసింది.

తొమ్మిది పేజీలగల ఈ పత్రం సరుకులు స్వేచ్ఛా రవాణా గురించి అనేక నిబంధనలను పొందుపరిచింది

వ్యవసాయ ఉత్పత్తులు మున్నగు సహజ సంపదకు సంబంధించిన సరుకులలో 28 శాతం మేరకు 5 సంవత్సరాలపాటు కస్టమ్స్ పన్నులను నిబంధనలను ఉపసంహరించారు. పదిశాతం పారిశ్రామిక సరకులపై పదిసంవత్సరాల పాటు పై నిబంధనలను విధించారు.

కష్టమ్స్ నిబంధనలను విధించని సరకులు జాబితాను ప్రతియేటా అరబ్ ఆర్థిక ఐక్యతా మండలికి నివేదిస్తారు.

దక్షిణ రొడీషియాలో ఆఫ్రికన్లపై చేతిబాంబుల ప్రయోగం

సిల్వాయో ఆగస్టు 14

దక్షిణ రొడీషియాలోని సబూస్యేనిలో ఒక ఉద్యానవనంలో గతరాత్రి చేతిబాంబులు ప్రయోగించిన పరితంగా 8 మంది ఆఫ్రికన్లు గాయపడ్డారు.

ఇళ్లుకూలి ఢిల్లీలో అయిదుగురి మరణం 24 గంటలలో 16 దుక్కుల వర్షం

న్యూఢిల్లీ ఆగస్టు 15

నిన్నరాత్రి నుండి ఎడతెగకుండా కురుస్తున్న వరంమూలంగా నగరంలో అక్కడక్కడ ఇళ్ళు కూలి అయిదుగురు చనిపోయారు పదమూడు మంది గాయపడ్డారు.

చనిపోయినవారిలో ముగ్గురు పిల్లలు

గాయ పడినవారిలో నలుగురిని హాస్పిటల్లో చేర్చారు వారి స్థితి ప్రమాదకరంగా వున్నట్లు తెలుస్తోంది

నగరంలోని పల్లపు ప్రాంతాలన్నీ నీట మునిగి వున్నాయి

యమునా నదికి అకస్మాత్తుగా వున్న వేట అన్నీ రెండు మూడు రోజుల నీటితో నిండి వున్నాయి ఆ నీరుతోడి వేయడానికి పైర్ సర్వీసువారిని పిలిచారు నిన్న మధ్యాహ్నం గం 2 30 నుంచి 24 గంటలలో 16 దుక్కుల వర్షం కురిసింది.

టర్కీ జాతీయుల గ్రామాలలో కరువు

నికోషియా ఆగస్టు 15

"వేలకొలదిమంది సైప్రస్‌లోని టర్కీ జాతీయులు అభిమానంతో ఆకలి దాపనైనా తప్పామనుగాని దుర్మార్గాలకు లొ గము - అనే పట్టుదలతో వున్నారని " టర్కీ జాతీయుల్ని తిండిలేకుండాచేసి మాస్కి పంపాలని గ్రీకు జాతీయులు చేస్తున్న వన్నాగాలనుంచి వారిని కాపాడవలసి వున్నదనీ సైప్రస్ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఫజిల్ కుచుక్ (టర్కీ జాతీయుడు) పత్రికా విలేకరులకు వెల్లడించారు.

అవిదంగా ఆహార పరవరాలమీద ఆధారపడే టర్కీ జాతీయులు సైప్రస్‌లో 55 వేల మంది వుంటారని ఆయన అన్నారు.

ఆందోళన అనవసరమటు

ఆహార పరిస్థితిపై రాష్ట్ర ఆహార మంత్రి ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ ఆగస్టు 14

కిలో 48 పైసలకు అమ్మే బియ్యం ఇంకా ఎక్కువగా నరవరాచేసే బాధ్యత కేంద్రానిదే నని రాష్ట్రప్రభుత్వం ఏమీచేయలేదని రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ బలరామి రెడ్డిగారు నే డిక్కడ చెప్పారు

నర్సాపురం జిల్లాలకలెక్టర్లు అధికారులతో సమావేశం జరపటానికి వచ్చిన వ్యవసాయ మంత్రి చర్చల అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో బియ్యానికి కొరత ఏమీలేదని పరిస్థితిఅంతా బాపుదని వచ్చిన సమస్యఅంతా ధర విషయ లోనేనని అన్నారు

రాష్ట్రంనుంచి గత సంవత్సరంలో కన్నా రెండు లక్షల టన్నుల బియ్యం ఎక్కువ ఎగుమతి చేయవచ్చునన్నారు. గత సంవత్సరం 42 లక్షల టన్నుల చిల్లర నందిసప్పుడు 8 లక్షల టన్నులు ఎగుమతి అయిందని ఈ సంవత్సరం 45 లక్షల టన్నుల వరకూ నంట నందింది కాబట్టి ఇకా మరో రెండు లక్షల టన్నులు ఎక్కువ ఎగుమతి చేయటానికి అవకాశం వుందని చెప్పారు.

రాష్ట్రంలో ప్రభుత్వం ప్రొక్యూరుచేసిన 180 వేల టన్నులకుగాను మిల్లర్లు ఇంకా ఇవ్వాల్సింది 21 వేల టన్నులు మాత్రమేనని తెలియచేశారు కొత్త ధరలు ప్రకటించినాటికి మిల్లర్లు 40 వేల టన్నులు ప్రభుత్వానికి ఇవ్వాల్సి వుండేదని ఆ మొత్తం ఇపుడు 21 వేల టన్నులకు తగ్గిందని ఈ మొత్తం కూడా త్వరలోనే సేకరిండ గలమని చెప్పారు ఈ మొత్తం అంతా ఇదివరకు నిర్ణయించిన ధరలకే ప్రొక్యూరు చేయబడింది కాబట్టి ఆ ధరలకే మిల్లర్లు ఇవ్వాల్సి వుంటుందని కొత్తధరల ప్రకారంకాదని ఖండితంగా చెప్పారు

ప్రొక్యూరుచేసిన బియ్యం ఇచ్చిన మేరకు ప్రాసెస్యింగ్లు ఉపసంహరించటానికి ప్రభుత్వము యిత్నిస్తుందని చెప్పారు

ఇకా రావాల్సిన 21 వేల టన్నుల్లో కృష్ణాజిలా మిల్లర్లను చి రావాల్సింది 3800 టన్నులు వుంటు న్నారు.

పబ్లిక్ ధరకు సరఫరాచేసున్న బియ్యం భారత ప్రభుత్వం పబ్లిక్ ఇవ్వడ వల్లనే గాని రైతుమిల్లర్లు తక్కువధరకు ప్రభుత్వానికి ఇవ్వటంవల్లకాదని గట్టిగా చెప్పారు.

ఇటీవల ప్రకటించిన ప్రభుత్వ ఉత్తర్వు మేరకు రాష్ట్ర లో వ్యాపారస్తులు తమవద్ద నిర్ణీత కోటాకన్నా ఎక్కువగా ఉన్న స్టాకును ప్రకటించారని ఈ ప్రకటన ప్రకారం కృష్ణా జిల్లాలో 31 వేల టన్నులుందని ఇకా ఉత్పత్తిదార్ల వద్దనుంచి అటువంటి ప్రకటనలు రావల్సి వుందని ఒక వారంలోగా ఈ ప్రకటనలు తెప్పించాలని కలెక్టర్లకు ఆ దేశం ఇవ్వనని మంత్రి తెలియ చేశారు

ఈ ప్రకటించిన స్టాకు నుండి వ్యాపారస్థులుగాని మిల్లర్లుగాని నిర్ణీత ధరలకు ఎవరికీ అమ్ముకున్నా అభ్యంతరం లేదని దక్షిణ మండలంలో ఎక్కడైతా అమ్ముకోవచ్చునని అయితే ప్రభుత్వానికి ఎక్కువంటు చెప్పాల్సి వుంటుందని ఆయన అన్నారు

ఇలా ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయుచిస్తే రాష్ట్రంలో నిల్వలు లేకుండా రాష్ట్ర ప్రజలకు ఇబ్బంది కలగదా అని ప్రశ్న దగా రాష్ట్ర ప్రజలకు అవసరంవస్తే ఆ మేరకు తీసుకోవటానికి కలెక్టర్లకు అధికారాలిచ్చామని చెప్పారు. పరిస్థితులన్నీ ప్రభుత్వాధికారులు గమనిస్తుంటారని అవసరం వచ్చినప్పుడు ఈ అధికారం ఉపయోగిస్తారని అన్నారు

మధ్యప్రదేశ్ బియ్యం 5 వేల టన్నులు ఈ రాష్ట్రానికి కేంద్రం కేటాయించిందని దానిని 48 పైసలు చొప్పున అమ్మే రిటోలకు సరవరా చేస్తామని చెప్పారు

ఈ రోజున మంత్రి బలరామిరెడ్డి అధికారులతోపాటు పట్టణంలో కేంద్ర గిడ్డంగులు కొన్ని చౌకదిపోలు తనిఖీచేశారు

ఈ పాయంత్రం మిల్లర్లతో సంప్రదించి దిన మీదట ఆయన హైదరాబాదు వెళ్ళిపోతారు

జౌళి పరిశ్రమకు రెండవ వేతనాల బోర్డు నియామకం

న్యూఢిల్లీ ఆగస్టు 14

జౌళి పరిశ్రమలో పనిచేసే వారి వేతనాల వ్యవస్థను పునర్వ్యవస్థీకరించడానికి, రెండవ వేతనాల బోర్డును కేంద్ర ప్రభుత్వం నియమించింది.

ఉద్యోగ విరమణ చేసిన ఆంధ్రా హైకోర్టు జడ్జి శ్రీ కె వీరభంకరన్ ఈ బోర్డు అధ్యక్షులుగా వుంటారు ఈ వేతనాల బోర్డు కేంద్ర కార్యాలయం హైదరాబాద్‌లో వుంటుంది. యజమానుల ప్రతినిధులుగా శ్రీ డి పి కటారి శ్రీ సురోత్తకు శ్రీ ఏ. హుతీసింగ్ వున్నారు

పనివారి ప్రతినిధులుగా శ్రీ జి రామానుజం శ్రీ ఎ. యన్ బజ్ వుంటారు

శ్రీ తులసీదాస్ జాదవ్ ప్రొఫెసర్ యమ్ పి దేశాయి ఇండిపెండెంట్ సభ్యులుగా వుంటారు

పోచంపాడుకు ఆమోదముద్ర

అధికార ప్రకటన

హైదరాబాద్ ఆగస్టు 14

గోదావరినదిపై 40 కోటి 10 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన పోచంపాడు ప్రాజెక్టుకు ప్రణాళికా సంఘం ఆమోదం తెలిపిందని నేడిక్కడ అధికారికంగా ప్రకటించారు

ఈ ప్రాజెక్టుక్రింద తెలంగాణా ప్రాంతంలో 5 లక్షల 70 వేల ఎకరాల భూమి సాగులోకి వస్తుంది

కాగజ్‌నగర్‌లో చౌకడిపోలపై ఆందోళన

వెల్లింపల్లి ఆగస్టు 11

ఆగస్టు 9 ఆదివారంనాడు కాగజ్‌నగరు పట్టణ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన అధిక ధరలకు వ్యతిరేకంగా ఊరేగింపు జరిగింది. స్థానిక నాయకులు శ్రీజి మొండి (శ్రీ తిరపతి రావు) శ్రీ యం. వీరయ్య గారు నాయకత్వం వహించినారు. చోకు దాన్య వ్యాపారాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని, బ్యాంకులను జాతీయం చేయాలని ధరలు తగ్గించాలనీ దొంగనిల్వలను బయటికి లాగాలని, కూడు గుడ్డ ఇవ్వండి, లేదా గడ్డి దిగండని నినాదాలిస్తూ ఊరేగింపు పార్టీ ఆఫీసునుండి బయలుదేరి ది. గాంధిపొలిలో జరిగిన బహిరంగ సభకు ఆదిలాబాదు జిల్లా కమ్యూనిస్టునాయకులు శ్రీ సి. నర్సయ్య అధ్యక్షతనుమాంచినారు నిర్మల్‌లో అలై 6 వ విద్యార్థులపైన మరియు అహ్మదాబాదులో జరిగిన కాల్పులను తీవ్రంగా అందిస్తూ వీటిపైఎదారణ జరపాలని తీర్మానించారు.

కాగజ్‌నగరు పట్టణంలో నివసించే 38 వేల మందికి 4 చౌకదుకాణాలు ఏమాత్రం సరిపోవని, కనీసం 10 చౌకధాన్య దుకాణాలు తెరిచి అందరికీ కార్డులుయిచ్చి ధాన్యం సప్లయి చెయ్యాలని కోరుతూ మరో తీర్మానంలో కోరారు

గత 6 మాసాలనుండి ఇప్పటి జాదుఅయితున్న జాదగాండ్రపై పోలీసు అధికారులు ఎట్టిదర్యా తీసుకోకపోవడం చాలనిదారకరమని వెంటనే తగిన చర్య తీసుకొని జాదమాటను అపాలని తీర్మానించారు. అధ్యాపకీ అధికారులు తమ అధికారాన్ని దుర్వినియోగపరుస్తూ అధ్యాపకీ కంట్రాక్టర్లతో మిలాఖతై ప్రజలపై పాల్పడుతున్న దాడులను తీవ్రగా ఖండించారు

ఆహార సమస్య : జోగిపేట తహసీల్ ఆఫీసు ముందు వందమంది నిరశనదీక్ష

చౌక ధరలకు ఆహార ధాన్యాలను అందించాలని కోరుతూ ప్రదర్శనలు

హైదరాబాద్ ఆగస్టు 15

చౌక ధరలకు బియ్యం తదితర ఆహార ధాన్యాలను అందజేయవలసిందిగా కోరుతూ దాదాపు వంద మంది హరిజన రైతులు వ్యవసాయ కార్మికులు నిన్నటి నుండి మెదక్ జిల్లా జోగిపేట తహశీల్దార్ కార్యాలయం ముందు నిరాహారదీక్ష కొనసాగిస్తున్నారు

జోగిపేటలో ఈ మధ్యనే తెరచిన మూడు చౌక దుకాణాల్లోనూ గత రెండు మూడు రోజులుగా బియ్యంగానీ గోధుమలుగానీ కానీ లేవు

ఈ విషయాన్ని తహసీల్దారు దృష్టికి తీసుకు వచ్చే నిమిత్తం పేద ప్రజాసమితి అందరూ నిన్న తహశీల్దార్ కార్యాలయం వద్దకు ఊరేగింపుగా వెళ్ళి ప్రదర్శనలు జరిపారు

ఈ విషయంలో అధికారుల కదలి సత్వర దర్యలను తీసుకోవలసిందిగా దిమాండ్ చేస్తూ మాజీ శాసనసభ్యులు శ్రీ బసవయ్య మరి వందమంది వ్యవసాయ కూలీలు నిన్నటి నుండి తహసీల్దారు కార్యాలయ యెదుట నిరాహార దీక్ష ప్రారంభించారు

ఆహారసమస్య తీవ్రత

ప్రభుత్వానికి కాంగ్రెసు పార్లమెంటు సభ్యుల హెచ్చరిక

న్యూఢిల్లీ ఆగస్టు 14

దేశంలో ఆహార సమస్య ప్రమాకరంగా పరిణమించిందని ఆహార కొరతకు అధిక ధరలకు వ్యతిరేకంగా ఎదిలక్షల మంది ప్రదర్శన జరిపారంటే దేశంలో అసంతృప్తి ఎంత తీవ్రంగా ఉందో తేలికగానే గ్రహించవచ్చునని కనుక కేంద్ర మంత్రి వర్గం ఈ విషయంలో అవసరమైన దర్యాప్తు చేపట్ట వలసి వుంటుందని వక్కాణిస్తూవచ్చినట్లు మంది కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు వే దొక సంయుక్త ప్రకటన జారీ చేశారు.

ఈ ప్రకటనపై క్రియయులు దివాన్‌చమన్ లాల్ డాక్టరు వంశాలురావుదేశ్‌ముఖ్ కన్నన్ పి హెచ్ జైదేవ్ పి ఎన్ తట్టూ గ్వాలియర్ మహారాణి పాటియాలా మహారాణి శ్రీమతి పాపిత్రినిగామ్ శ్రీయతులు పి సి శేఖర్ బన్సీలాల్ రామసేవక్ చౌదరి పన్నాలాల్ బరుపాల్ బి శెగుజ్రాల్ కె సి శర్మ పి కె. అన్నా సంతకాలు చేశారు.

చౌక దిపోలను ఎక్కువగా స్థాపించాలని వారికంధారుల సహకార సంస్థలను స్థాపించి తగినంతగా ఆహార పదార్థాలను సరవరా చేయాలని వారు తమ ప్రకటనలో సూచించారు

'సిసలైన' కమ్యూనిస్టు వర్గపదును!

కోయంబత్తూరు సమ్మెలో పాల్గొనని పోటీపార్టీ ప్రకటన

కోయంబత్తూరు ఆగస్టు 14

కోయంబత్తూరు బంద్ ఉద్యమంలో తమ సంఘం పాల్గొనడంలేదని తెలుపుతూ పోటీపార్టీ నాయకుల పారత్యం క్రిందవున్న కోయంబత్తూరుజిల్లా జనరల్ ఇంజనీరింగ్ మెకానికల్ వర్కర్స్ యూనియన్ నాయకత్వం నేటి ఉదయాన ఒక ప్రకటన జారీ చేసింది.

గుల్బర్గాలో విద్యార్థులపై లారీ ఛార్జి

గుల్బర్గా ఆగస్టు 14

స్థానిక ప్రభుత్వ అర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రవేశించబోయారని విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జి జరిపిన పరితంగా నల్గురు విద్యార్థులు గాయపడారు. గాయపడినవారిలో ఒకరిని స్థానిక ఆస్పత్రిలో చేర్చారు.

ట్యూషన్ ఫీజులు తగ్గించాలని గతవారం రోజులుగా ఈ కళాశాల విద్యార్థులు సమ్మె చేస్తున్నారు.

ఊరేగింపు జరుపుకుంటూ కళాశాల సమీపంలోకి వచ్చిన విద్యార్థులు తమని తోసుకులోనికి వెళ్ళకోయారని పోలీసులు లాఠీలు ప్రయోగించారు.

సిర్సీ విద్యార్థుల నిరాహారదీక్ష

3 వ దశంచే ప్రారంభం

సిర్సీ ఆగస్టు 13

సిర్సీ కళాశాల విద్యార్థుల సమ్మె ప్రారంభమయి 4 రోజులు పూర్తయ్యింది. దీనితోపాటు 3 వ దశం నిరాహారదీక్ష ప్రారంభ మయ్యింది

ప్రభుత్వ కళాశాలలోని జీతాల స్థాయికి తమ జీతాలను కూడా తగ్గించాలని విద్యార్థులు చేస్తున్నారు.

నిన్న జరిగిన విద్యార్థుల సభలో స్థానిక ప్రజలు పాల్గొని మద్దతు ప్రకటించారు

దేశానికి పరమ శత్రువులు

తిండి గింజల నిల్వదారులు, లాభార్జనపరులు దొంగ వ్యాపారులేనని రాష్ట్రపతి ఖండన

న్యూఢిల్లీ ఆగస్టు 14

"ఆహార ధాన్యాల నిల్వదారులు లాభార్జనపరులు దొంగ వ్యాపారులు చట్టా వ్యాపారులు మన సమాజానికి పరమ శత్రువులు ఎంతటి ఉన్నతస్థానంలోవున్నా ఎంత ప్రముఖులైనా ఎంతటి పలుకుబడి కలిగివున్నా అలాంటి వారిందరిపైనా తీవ్ర చర్యలు తీసుకొనకతప్పదు" అని రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్ 17 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో నేడు రేడియోలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు

మనం చెడుసమయాలను సహిస్తే మనయందు విశ్వాసాన్ని కోల్పోతారు అని ఆయన హెచ్చరించారు

సంఘ వ్యతిరేక చర్యలు సాగించేవారి విషయంలో మనం మెతకగా వ్యవహరిస్తే మనం సమాజానికి మహాపరాధం చేసిన వాళ్ళమవుతాము అని రాష్ట్రపతి స్పష్టంచేశారు.

దేశంలో ప్రబలిన అవినీతికి వ్యతిరేకంగా కూడా గట్టిగా పోరాటం సాగించవలసిన అవసరాన్ని డాక్టరు రాధాకృష్ణ తన ప్రసంగంలో నొక్కిచెప్పారు.

ఆహార ధాన్యాలు తదితర జీవితావసర వస్తువుల ధరలను అరికట్టడానికి ప్రభుత్వం శక్తివంతమైన చర్యలు అవలంబిస్తున్నట్టు ఆయన తన ప్రసంగంలో పేర్కొన్నారు

అయితే దుష్ట వ్యతిరేక చర్యలనుగాని హింసా ధోరణులనుగాని ఎవరూ ప్రోత్సహించరాదని ఆయన అన్నారు

జాతీయ సమైక్యతాసాధనమనుగురించి నాగా సమస్యను గురించికూడా రాష్ట్రపతి తన ప్రసంగంలో ప్రస్తావించారు

ఇరుగు పొరుగు దేశాలైన పాకిస్తాన్ చైనాలతో భారతదేశ సంబంధాలు తమ సంతృప్తికరంగా లేవనీ వీటివల్ల ఆ దేశాలకు మన దేశానికి కూడా చాలా హాని కలుగుతున్నదనీ అర్థం గొరవానికి భంగ రానివిధంగా ఆ దేశాలతో సంబంధాలను మెరుగుపర్చుకోవడానికి భారతదేశం శక్తివంచనలేకుండా పాటుపడుతూనే వు టుందని ఆయన వివరించారు

ఆసియా ఆఫ్రికా ఖండాలలో కొత్తగా స్వాతంత్ర్యం పొందిన అనేక దేశాలకు ఆయన తన ప్రసంగంలో సుస్వాగతం చెప్పారు

సంపూర్ణ నిరాయుధీకరణ సమస్యలపై కొంత అభివృద్ధి సాధి చబడినందుకు రాష్ట్రపతి తన ప్రసంగ లో హర్షం ప్రకటించారు

జవహర్‌లాల్ నెహ్రూ మరణం విషయం రాష్ట్రపతి రాధాకృష్ణ ప్రస్తావించి నెహ్రూ ఆశయాల పాదరకు మనమంతా కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు

భిలాయ్, బొకారోలు రష్యా - భారతదేశాల స్నేహానికి చిహ్నాలు

మాస్కోలో భారతరాయబారి శ్రీ కౌల్ ప్రసంగం

మాస్కో ఆగస్టు 14

నానాటికీ భారత సోవియట్‌ల మధ్యస్నేహసంబంధాలు అభివృద్ధి చెందుతున్నాయి అకాలేశ్వర్ బరోని భిలాయ్ బొకారోలు రెండు దేశాల మధ్యగల సహకారానికి సుహృద్భావానికి చిహ్నాలు అని సోవియట్‌లోని భారత రాయబారి శ్రీ కౌల్ భారత స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంలో నిన్న సాయంత్రం ఇక్కడ ఏర్పాటు చేయబడిన సభలో ప్రసంగిస్తూ అన్నారు

ఆసియా ఐరోపాలకు చెందిన సోవియట్ రష్యాకు ఆఫ్రికా - ఆసియా వ్యవహారాలలో పాల్గొనే హక్కు కలదని ఆయన అన్నారు.

భారతదేశంలోమనిషిని మరోమనిషి దోపిడీ చేసే వ్యవస్థనూ దారిద్ర్యాన్ని నిర్మూలించడ లో సోవియట్ సహకరిస్తున్న దుకు మేమెంతైనా సంతోషిస్తున్నాం అనిశ్రీ అన్నారు

భారత - సోవియట్ స్నేహసంబంధాలు అభివృద్ధి చెందటాన్నిగురించి సదువుడు వక్తలు ప్రసంగించారు

భారతదేశం వలస పరిపాలన నుండి విముక్తి చెందటంతో మిగిలిన వలస దేశాలు విముక్తి ఉద్యమాలను ప్రారంభించాయని ప్రత్యేకగా భారతదేశ చరిత్రపై పరిశోధనం కావించిన ప్రసిద్ధచరిత్రకారుడు దయకోవ్ అన్నారు

భారతదేశం అనుసరిస్తున్న అహింస విధానాన్ని శ్రీ దయకోవ్ ప్రశంసించారు నెహ్రూ అనుసరించారని సోవియట్ భారతదేశాల మధ్య దృఢమైన స్నేహ సంబంధాలు అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు

పోలండ్‌లో భారత నౌకల నిర్మాణం

వార్సా ఆగస్టు 15

ఒకభారతనౌకా యజమానికోసం గిడినియా నౌకానిర్మాణకేంద్రంఇప్పుడు నాలుగుమోటారు ఓడల్ని నిర్మిస్తున్నదని పోలిసు వార్తా సంస్థ నేడు ప్రకటించింది

ఈ ఓడలు ఒక్కొక్కటి 300 టన్నుల బరువు తీసుకుపోగల శక్తి కలిగి వుంటాయి గంటకు 17 నాట్లు పోగలుగుతాయి వీనిలో వస్తువులను శీతలపరచేటందుకు గదులూ తిను బండి సూనెలు నిలవచేసే టాంకులూ ఏర్పాటు చేయబడుతున్నాయి

పోజ్నాన్‌లోని సిగిల్స్కీ కర్మాగారం ఈ ఓడలకు ఇంజన్లను తయారు చేస్తుంది

విజయవాడలో దొంగ సారా ముగ్గురి అరెస్టు

విజయవాడ ఆగస్టు 13

విజయవాడప్రొహిబిషన్ ఆఫీసరు శ్రీయస్ వి కలపతిరావు, సబ్‌ఇన్‌స్పెక్టరు ఎ శేఖర్‌రావు సహాయంతో వెయ్యి రూపాయల కిమ్మత్తు గల ఇండియాలో తయారైన విదేశీ మద్యాన్ని కల్గి వున్నారనే నేరంపై ఎండ్ల సీతారామయ్య కిలం దూరావు ఈదెర త్తమ్మ అనే వారలను అరెస్టు చేశారు

మందు తీసుకోడానికి వినోబా నిరాకరణ

103 5 డిగ్రీల జ్వరం

వార్ధాగాంధీ ఆగస్టు 15

టైఫాయిడ్ జ్వరంతో బాధపడుతున్న ఆచార్య వినోబాభావే డాక్టర్లు తన రక్తాన్ని పరీక్షించడానికి అంగీకరించడంలేదు మందులు కూడా తీసుకొనడంలేదు

ఆచార్య వినోబాభావేకు నిన్నటి రోజున 103 5 డిగ్రీల జ్వరంవుంది గతరాత్రి అంతా ఆయన కలత నిద్రపోయారు

న్యాయవాదుల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థుల కోర్కెను బలపర్చారు.

రేపు విద్యార్థుల ప్రతినిధివరం ఒకటిరాష్ట్ర సహకారశాఖ మంత్రి శ్రీ రామకృష్ణా హెగ్డేని కలుసుకోబోతున్నది.

విద్యాధరపురం గృహదహనాల కేసు

ముద్దాయిలు నిర్దోషులని కేసు కొట్టివేత

విజయవాడ ఆగస్టు 14

విద్యాధరపురం కుమ్మరిపి లెం ప్రాంతాల్లో గృహదహనాలకు బాధ్యు లు శ్రీ అదినారాయణ విజయ శ్రీమతి చుక్కాయమ్మ మరొకరిపై పెట్టిన మూడు కేసులను నేడు సెకండ్ క్లాసు జ్యూడీషియల్ మాజిస్ట్రేటు కొట్టివేశారు

సీతన్నపేట గృహదహనాల కేసు సాక్షిపై పోలీసుల హింస

సీతన్నపేట గృహదహనాల కేసు నిన్న సెకండ్ క్లాస్ జ్యూడిషియల్ మాజిస్ట్రేటు కోర్టులో విచారణకు వచ్చినపుడు పోలీసులు తీసుకొని వచ్చిన సాక్షి శ్రీ పోలయ్య కోర్టు ఎదుట హాజ్జాలమీ నూ తనకు ఏ విషయమూ తెలియదని. తనకు పోలీసువారు అలా చెప్పమనే చెప్పారని చెప్పాడు దానితో పోలీసులు అతన్ని లాకప్‌లో తీవ్రంగా హింసించినట్లు తెలుస్తోంది

ఇన్స్పెక్టరూ అతను విజయవాడ నెం 5 పోలీసు స్టేషన్ లాకప్‌లోనే వున్నాడనీ అన్నతికి కూడా తీసుకొని వెళ్ళలేదనీ వెంటనే అతన్ని విడుదల చేయాలని పోలయ్యగారి భార్య ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసింది.

(పి. వి.)

వర్జీనియా పొగాకు ఉత్పత్తి దార్లకు శిక్షణ

మద్రాసు, ఆగస్టు 13

వర్జీనియా పొగాకు ఉత్పత్తికి సంబంధించిన మేలురకం పద్ధతులను గురించి రాజమండ్రిలోని కేంద్ర పొగాకు పరిశోధన సంస్థలో ఉత్పత్తిదార్లకు మాస్టర్లకు శిక్షణ ఇస్తారు పొగాకు ఉత్పత్తికి సంబంధించిన పాదారణ విషయాలతోపాటు విద్యా త విషయాలలోను అదరణకు సంబంధించిన అంశాలలోనూ ఈ శిక్షణ ఉంటుంది

ఈ పరిశోధన సంస్థకు చెందిన గుంటూరు పరిశోధనస్థానాలలో కూడా స్వల్ప కాలిక శిక్షణ యిస్తారు

వివిధ దేశాల్లో

(9 వ పేజీ తరువాయి)

భారతదేశం ఎంతో అదృష్టం చేసుకున్నదని అన్నారు

సభలో అనేకమంది సోవియట్ ట్రేడ్ యూనియన్ నాయకులు, సాంస్కృతిక సంఘాలు మాట్లాడారు భారత ప్రజలకు తమ శుభాకాంక్షలను తెలియజేశారు

కైరోలో

ఈజిప్టురాజధాని కైరోలోభారత రాయబార కార్యాలయంవద్ద భారత స్వాతంత్ర్య దినోత్సవం పెద్ద యెత్తున జరిగింది ఐక్య అరబ్ రిపబ్లిక్ పత్రికలు ప్రత్యేక వ్యాసాలు ప్రకటించాయి ముఖ్యంగా ప్రధాని నెహ్రూ స్మృతికి జోహార్లు తెలియజేశాయి

టోక్యోలో

జపానురాజధాని టోక్యోలోని భారతీయులు స్వాతంత్ర్య దినోత్సవాన్ని భారత రాయబారి కార్యాలయంలో జరుపుకున్నారు భారత దేశంలో దదువుకున్న జపాన్ విద్యార్థులు కూడా హాజరయ్యారు

కాట్మండు

నేపాల్ రాజధాని కాట్మండులో జరిగిన భారత స్వాతంత్ర్యదినోత్సవానికి నేపాల్ అధికారులు, అనధికారులు అనేక మంది హాజరయ్యారు రాష్ట్రపతి రాధాకృష్ణ సందేశాన్ని భారత రాయబారి చదివారు

కొలంబోలో

సింహళ రాజధాని కొలంబోలో భారత హైకమీషనర్ కార్యాలయంలో భారత జాతీయ జండాను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకున్నారు సింహళంలో ఇ గ్లీషు దిన పత్రికలో భారత దేశాభివృద్ధిని సమీక్షించే ప్రత్యేక అనుబంధాన్ని ప్రచురించారు.

భారత్ అలీన విధానానికి 'ప్రావ్దా' ప్రశంస

మాస్కో ఆగస్టు 14

ఒక వైపున సామ్రాజ్యదేశాలు మరొక వైపున "పెకింగ్ ఏడివాదులు" ప్రత్యక్షంగాను పరోక్షంగాను ఎంతగా ప్రయత్నించి నప్పటికి భారతదేశం అలీన విధానాన్ని గట్టిగా అనుసరించడం ద్వారా ప్రపంచశాంతిని సుస్థిర మొనర్చి దని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక ప్రావ్దా" భారతదేశ 17 వ స్వాతంత్ర్య దినోత్సవసందర్భంలో ప్రచురించిన ప్రత్యేక వ్యాసంలో పేర్కొన్నది.

భారత ప్రభుత్వం అనుసరించిన అచ్చితనైన అలీనవిధానం ప్రపంచ శాంతి సుస్థిరతకు బాగా తోడ్పడింది ఈ విధానాన్ని భారతదేశం చేత విపర్యయచేయడానికి సామ్రాజ్యవాదులు పదే పదే ప్రత్యక్షంగాను పరోక్షంగాను ప్రయత్నించారు ఈ విషయంలో సామ్రాజ్యవాదులకు అనుకోని మిత్రులు పెకింగ్ ఏడివాదులు తోడయ్యారు

ఏమైనప్పటికీ అలీనవిధానం తన పైదేశకనీతికి తిరుగులేని పునాది అని భారతదేశం పునరుద్ఘాటించింది వియత్నాం ప్రజాతంత్ర రిపబ్లిక్‌పై అమెరికా దాడిని ఖండించడంలోను లైస్‌పై టర్కీ దురాక్రమణను ఖండించడంలోను భారతదేశ అలీన విధానం స్పష్టంగా వ్యక్తమైనదని ప్రావ్దా వ్యాసంలో పేర్కొనది

యు ఏ విధాన సభను

రేడియో

మంగళవారం, ఆగస్టు 18
శక 1886 శ్రావణ 27

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, ప్రసార విశేషాలు 6-40 ఆం వా: 6-45 భక్తి రంజని-దేవీస్తుతి 6 55 సూక్తిముక్తావళి: 7-00 తె వా: 7-15 దక్షుర గం: 8-00 ఆం వా: 8-15 ప్రాంజలి: 8 30 వీణ: 9-00 సమాప్తి

మధ్యాహ్నం: 11-30 లలిత సంగీతం 11 45 ఉ॥ పాఠశాలలకు: 12-15 వార్తలు-వ్యాఖ్యలు 12-30 కార్మికుల కార్యక్రమం: 1 00 వనితావాణి: 1-30 గానసుధ: 1-40 హిం. వా: 1-50 తె వా: 2-00 వాతావరణ సూచన సమాప్తి

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు 6 05 ప్రాం వా: 6-15 ప్రస్తుతాంశం: 6-20 గ్రామస్థుల కార్యక్రమం. 7-00 తె వా: 7-15 గ్రామస్థుల కార్యక్రమం: 7 30 ఏర్మ్ సంగీతం 7-45 రేడియో వార్తావాహిని: 8-00 వీణ 8 30 శ్రోతల ఉత్తరాలకు జవాబులు: 8 45 పరనవినోదిని: 8-55 ప్రస్తుతాంశం: 9 00 ఆం వా: 9-15 అంగ్లమున: 9-25 విరామ సంగీతం: 9-30 ఎశ్వవిద్యాలయాలకు: 10-00 ఎ జగన్నాథ: 10 30 ఆం వా 10-35 సమాప్తి - జన గణ మన

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం కార్యక్రమ వివరణ: 6-40 ఆం వా: 6-45 భక్తి రంజని 6 55 సూక్తిముక్తావళి: 7-00 తె వా 7-15 సంకీర్తనం: 7-30 బి రాజలక్ష్మి 7-45 రాగమంజరి: 8-00 ఆం. వా: 8 -15 విజయవాడ వలె 8-30 విజయవాడవలె 9-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 ఉ॥ పాఠశాలలకు 12-15 భజన్ 12-30 కార్మికుల కార్యక్రమం 1 00 వనితావాణి 1-30 వాద్యగోష్ఠి: 1-40 హిం. వా: 1-50 తె వా: 2-00 వాతావరణ సూచన 2-10 ఉ వా 2-30 సమాప్తి

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6 05 ప్రాం. వా 6-15 ప్రస్తుతాంశం: 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి: 7-00 తె వా: 7 15 గ్రామస్థుల కార్యక్రమం: 7-30 నగర వాణి: 7-45 రేడియో వార్తావాహిని: 8-00 మీరు కోరిన పాటలు 8-30 గీత్ మంజల్ 8-45 ఈ మానవు పాట 8-50 విరామ సంగీతం: 8-55 ప్రస్తుతాంశం: 9-00 ఆం వా 9 15 ఉ వా 9-30 ఎశ్వవిద్యాలయాలకు: 10-00 వయోలిన్: 10-30 ఆం. వా: 10-35 సమాప్తి - జన గణ మన

హైద్రాబాద్ - బి

476.1 మీ (630 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు 39 42 మీ (9355 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హై ఎ.వలె: 7 45 సమాప్తి 49 02 మీ (6120 కిలోసై)

8-00 హై ఎ. వలె: 9-00 వాతావరణ సూచన సమాప్తి

42 02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 11-45 హై ఎ వలె: 2-10 బి రాజలక్ష్మి: 2 30 సమాప్తి.

సాయంత్రం. 6-00 హై ఎ. వలె 7-30 జానపద గేయాలు: 7 45 హై ఎ వలె: 8-30 బి రాజలక్ష్మి: 8-45 హై ఎ. వలె 9-15 ఆ ద్రుల శ్రేయస్సు - రూపకం: 9 30 హై ఎ. వలె 10 00 వేణువు: 10 30 హై ఎ వలె: 10-35 సమాప్తి - జన గణ మన

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)

60 98 మీ (4920 కిలోసై)

6 40 ఉ. వా ఆం వా: 6 45 మంగళ గానం: 7-00 తె వా 7-15 సంగీతమంజరి 7-30 మ ఎ. వలె: 8 00 ఆం వా 8-15 సమాప్తి.

211.3 మీ 1420 కిలోసై

41 90 మీ. 7160 కిలోసై

మధ్యాహ్నం: 12-00 కార్మికుల కార్యక్రమం: 12 30 మా॥ పాఠశాలలకు: 1 00 పాఠశాల - పొన్నమ్మాళ్ 1-30 ఆం వా 1-40 గీతమంజరి: 1-50 తె వా: 2-00 ఎదురు గీతం: 2 10 ఉ॥ పాఠశాలలకు తమిళం 2 40 సమాప్తి

211.3 మీ (1420 కిలోసై)

60 98 మీ (4920 కిలోసై)

సాయంత్రం: 5 30 పాశ్చాత్య సంగీతం 6 00 ఆం. వా 6 05 మ ఎ వలె: 6-20 వాతావరణ సూచన స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు (ఆంగ్లం): 6-30 కార్యక్రమ ఎవరణ-తమిళం: 6 35 టి ఎస్ వాసుదేవన్: 7-00 తె. వా: 7-15 వయోలిన్ త్రయము - నిలయ విద్వాంసులు: 7-30 నాటిక - తమిళం 7-45 ఎస్ వి. పార్థసారథి- తి రిచే: 8-55 ప్రస్తుతాంశం: 9-00 ఆం. వా 9-15 ఆంగ్ల మున: 9-30 సంగీతామృతం: 10-30 ఆం వా: 10-35 సమాప్తి - జన గణ మన

Account Test Andhrapradesh
Executive Officers Parts I II P W D Zillaparishad & Head masters Postal Tution Offered apply for free prospectus
ACCOUNT TEST INSTITUTE,
P B No 760 MADRAS 8

శ్రీ శాస్త్రి ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

అయితే రూ 17 వేల కోట్లను భారతదేశం ఖర్చుపెట్టింది అంతపెద్దమొత్తాన్ని భారతదేశం వెచ్చించగలదని ఎవరూ ఊహించి ఉండరు ఈ ఖర్చుతోపాటు దేశ ఉత్పత్తికూడా గణనీయంగా పెరిగింది కాని పక్కంలో ఇత ద్రవ్యం చలామణితో ఉండటం వలన ద్రవ్యోల్బణానికి దారితీసి ఉండేది

ప్రస్తుతం దేశంలో నెలకొని ఉన్న పరిస్థితి దృష్ట్యా ధరలు పెరుగుదలను నిరోధించేందుకు ప్రభుత్వం తీసుకోవలసిన తర్యలను గురించి మేం ఆలోచిస్తున్నాం

ఈదృష్ట్యా మన ఆర్థిక ఎదానాన్నీ పునఃపరిశీలన చేయాలని మేం భావిస్తున్నాం అయితే మన అంతిమలక్ష్యమయిన సోషలిస్టు విప్లవ నమూనా సమాజం విషయమై ఎటువంటి మార్పు ఉండదు

మహారాష్ట్ర గుజరాత్ ఉత్తర ప్రదేశ్ బీహారు బెంగాల్ రాజస్థాన్‌లో కొంత ఆహార కొరత ఉన్నది ఆహార సంక్షోభాన్ని మనం అధిగమించినట్టు నేను చెప్పటంలేదు

అయితే 20 రోజుల క్రిందటో లేదా నెల రోజుల క్రిందటో ఉన్న అసంతృప్తి నేడు లేదని ఖచ్చితంగా చెప్పగలను

ఆహార ధాన్యాలు కొరతగాఉన్న ప్రాంతాలకు దిగుమతి చేసుకున్న ఆహార ధాన్యాలను తరలించడంతోపాటు పంజాబ్ ఆంధ్రప్రదేశ్ మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలనుండి కూడ ఈ ప్రాంతాలకు ఆహార ధాన్యాలనుసమకూర్చేయటానికి ప్రభుత్వం అవసరమైనంతమేరకు కొనింపించి తమకున్న ఆహారంలో పాలుగు వారికి కూడ భాగం పెట్టవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను

విందులు వినోదాలకు నేను సుముఖుణ్ణి కాను విందులకై వంపే ఆహ్వానాలను మంత్రులు అంగీకరి దకుండా ఉంటే మంచిదని నేను అనుకున్నాను పొదుపు కొరకు అయితే ప్రజలపై అది ఎంతో మానిక ప్రభావాన్ని కలిగిస్తుంది

దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలు ఎంత కిష్టతరమైనప్పటికి వాటికొక పరిష్కారం మార్గాన్ని ప్రభుత్వం కనుగొన గలదనే హామీ ఇస్తున్నాను వచ్చే కొద్ది సంవత్సరాలలో ధరలు నిర్ణయించ బడతాయి మానవునికి కావలసిన ప్రాథమిక అవసరాలు ఆహారం, బట్టలు తలదాచుకొనేందుకు ఆశ్రయం తదితర సదుపాయాలు కలిగించబడతాయి

భారత పాకిస్తాన్ సంబంధాలు

భారత పాకిస్తాన్ దేశాల మధ్య ఉన్న విభేదాలను స్నేహ పూర్వకంగా పరిష్కరించుకునేందుకుగాను వచ్చే కొద్ది నెలలో ఉభయ దేశాలమధ్య సంభాషణలు జరగ గలవని ఆశిస్తున్నాను

గౌరవ ప్రతిష్ఠలకు భంగం కలుగకుండా పాకిస్తాన్‌తో ఒప్పందానికి రావటానికి మనం సిద్ధమే సంప్రదింపుల ద్వారా ఉభయ దేశాల మధ్యగల విభేదాలను అధిగమించే మార్గాన్ని కనుగొనేందుకు మనం కృషి చేయాలి

"భారత దేశంతో స్నేహ సంబంధాలను వాంఛిస్తూ పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ చేసిన ప్రకటన హర్షణీయమైనదే పరస్పర స్నేహ ప్రాతిపదికగా పాకిస్తాన్ భారత దేశాలు జీవించాలి

దురదృష్టం కొద్దీ ఉభయ దేశాల మధ్య సరిహద్దు సంఘటనలు జరగటం విచారకరం ఈ సంఘటనలు జరగటం వల్ల ఉభయ దేశాలలో ఎవరికీ ప్రయోజనంలేదు

భారత చైనా సంబంధాలు

భారతదేశం ఎదట చైనా వైఖరిలో ఎటువంటి మార్పులేదు అందుచేత మన వైఖరిలో కూడ మార్పులేదు సంప్రతింపులు జరగటంద్వారా చైనాతో మనకుగల వివాదాన్ని పరిష్కరించుకోటానికి మనం సిద్ధమే అయితే మన గౌరవ ప్రతిష్ఠలకు భంగంకలుగరాదు ఎటువంటి షెడరింపులకు లేదా బలప్రయోగానికో లేదా అటుంటా బులకో మన తలవంచబోము. మనం దేశాన్ని లొంగదీసు కొనేందుకు జరిపే ఎటువంటి ప్రయత్నాన్నయినా మన ప్రజలు కృతనిశ్చయతో ప్రతిఘటించి తీరుతారు మన మనుగడకు ఎటువైపునుండి ప్రమాదం వచ్చినా ఎదుర్కొగలశక్తి భారత దేశంలోని కోట్లాది ప్రజలకు ఉంది

బర్మా సీలోన్, నేపాలు ఆఫగనిస్తాన్ లాంటి పొరుగుదేశాలన్నిటితో నే బాగుండాలనేదే భారతదేశ ఆకాంక్ష సీలోన్ బర్మా దేశాలలో భారతీయ విషయమై కొన్ని చిక్కులు ఉత్పన్నమయ్యాయి ఈ విషయాలను దర్శించుకునేందుకు సీలోన్ ప్రధాని శ్రీమతి బండారునాయకా ఆహ్వానంపై భారతదేశానికి రావటం చాల సంతోషకరమైన విషయం అని విదేశాంగ మంత్రి శ్రీస్వరణ్‌సింగ్ త్వరలోనే బర్మా తదితర పొరుగు దేశాలను సందర్శించనున్నారు.

సైనికకూటములకు భారత్ వ్యతిరేకం

ఏ సైనిక కూటములోను భారతదేశం చేరదు స్వతంత్ర కార్యాచరణే భారతవిధానం తటస్థవిధానం నిరాయుధీకరణ చలనవిధాన వ్యతిరేకత జాతి వివక్షవిధాన వ్యతిరేకతలకు సంబంధించిన ప్రపంచ సమస్యల విషయంలో మనం స్వతంత్ర విధానాన్ని అవలంబిస్తాం చలన విధానానికి మనం బద్ధ వ్యతిరేకులం పోర్చుగీసు వలసలపై పోర్చుగీసు పెత్తనాని కూకటి వ్రేళ్ళతో పెకిలించివేయాలనేదే మన వాంఛ దక్షిణ ఆఫ్రికాలోగాని లేదా ఏ యితర దేశంలో జాతివివక్షవిధానం కొనసాగుతున్నప్పటికి దానిని మనంవ్యతిరేకిస్తాం 'సత్య మార్గాన్ని అవలంబించాలనేదే మన ధ్యేయం

ప్రధాని శ్రీ శాస్త్రి ఎర్రకోటకు చేరుకునే ముందు రాజఘాట్ శాంతివనం దగ్గరకు వెళ్ళి ఆ సమాధులపై పుష్ప గుచ్ఛాలను ఉంచారు

జాతీయ పతాకాన్ని శ్రీ శాస్త్రి ఎగుర వేస్తూండగా జాతీయ గీత ఆలాపించబడింది వందనం సూచకంగా 31 పార్లు ఫిరంగులు పేల్చబడ్డాయి

167 లక్షల దొంగ డబ్బు

సేలంలో బైటపడ్డ వైనం

సేలం ఆగస్టు 18

గడచిన రెండు రోజులలోను 100 మంది కమ్మర్షియల్ టాక్సు ఉద్యోగులు ఇక్కడ 25 వ్యాపార సంస్థల కార్యాలయాలపై దాడిచేసి జరిపిన సోదాల ఫలితంగా కోటి అరవై ఏడు లక్షల రూపాయల మేరకు దొంగ లెక్కలు బయట పడ్డాయి

దొంగ లెక్కలు వ్రాసిన వ్యాపారస్థులపై అక్కడికక్కడే రు 28 400 ల పెనాల్టీలు విధించి, వసూలు చేశారు

భారతదేశం ఎగుమతుల పెరుగుదల

న్యూఢిల్లీ ఆగస్టు 18

వర్తమాన ఆర్థిక సంవత్సరంలో మొదటి మూడునెలల్లో 200 6 కోట్ల రూపాయలు విలువగల ఎగుమతులను భారతదేశం చేయగలిగింది గత సంవత్సరం మొదటి మూడు నెలలకన్నా రు 20 4 కోట్ల రూపాయల విలువగల ఎగుమతులు జరిగాయి

ఈ కాలంలో దాలదేశాలకు భారతదేశం ఎగుమతులను అభివృద్ధి చేసుకొంది భారతదేశం ఎగుమతులు అభివృద్ధి చెందిన దేశాలలో అగ్రేమాయినియా ఆఫ్రికా అమెరికా బ్రిటన్ తూర్పు బోహా దేశాలు ఉన్నాయి

భోపాల్ ఫ్యాక్టరీ కార్మికులపై మేనేజిమెంట్ ఆరోపణ

భోపాల్ ఆగస్టు 3

పబ్లిక్ రంగంలోవున్న భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీలో 500 మందికిపైగా కార్మికులు పనిమందగింపు విధానాన్ని అనుసరించుతున్నారని మేనేజిమెంటు ప్రతినిధి ఒకరు ఆరోపించారు

వగటి షిఫ్టులో 300 మంది రాత్రి షిఫ్టులో 225 మంది తమ స్థానాలలో నిలబడుతున్నారు గాని పనికి ఉపక్రమించడంలేదు అయన అన్నారు

సూపర్ వైజర్లు పనికి ఉపక్రమి దమని తొందర చేసినా వారు మామూలుగా పనిచేయటం లేదని అన్నారు

నికోసియాలో ప్రేలుడు

నికోసియా ఆగస్టు 15

నిన్న రాత్రి పొద్దుపోయినాక నికోసియాలో గ్రీకు ప్రజలుండే ప్రాంతంలో పెద్ద ప్రేలుడు జరిగింది

ఒక గ్రీకు పైప్రట్ పత్రికా విలేకరి ఇంటి ముందున్న కారు బానెట్‌లో బాంబు ప్రేలి కారు ధ్వంసమయింది

అసభ్య ప్రవర్తనకు శాసనసభా సభ్యత్వం రద్దు

మహారాష్ట్రి శాసనసభలో శ్రీ ధోబేపై స్పీకర్ చర్య

బొంబాయి, ఆగస్టు 18

నిన్నటిరోజున మహారాష్ట్రి అసెంబ్లీలో అసభ్యంగా ప్రవర్తించినందుకు యోట్మల్ నియోజకవర్గంనుంచి ఎన్నుకోబడిన డెమాక్రటిక్ ఫ్రంట్ సభ్యుడు శ్రీ కె బి ధోబే శాసనసభనుంచి బహిష్కరించబడ్డారు

శ్రీ ధోబే నిన్న స్పీకరు ముందున్న మైక్‌ను లాగి పారేసి మైక్ అవరేటరును పేపరు వెయిట్‌తో కొట్టాడు

శాసనసభా కార్యక్రమ నిర్వహణలో ఒక ప్రధుత్వోద్యోగిని కొట్టి దండించడానికి ప్రయత్నించిన నేరానికి స్పీకరు ఆదేశంమీద పోలీసులు శ్రీ ధోబేను అరెస్టుచేసి శేరుపెట్టారు. ఆయనకు బెయిలు నిరాకరింప బడింది. ఆగస్టు 17 వ తేదీవరకు రిమాండు యిచ్చారు.

ముఖ్యమంత్రి తీర్మానం

శ్రీ ధోబే శాసనసభలోనే స్పీకరుయెడా విపరీత అసహనం ప్రదర్శించారనీ అందుచేత ఆయనను శాసనసభనుంచి నిళ్ళ కంగా తొలగి దాలని కోరుతూ ముఖ్యమంత్రి శ్రీ వి ఏ నాయక్ నేడు సభలోతీర్మానాన్ని ప్రవేశపెట్టాడు

పె జంట్ అండ్ వర్కర్సు పార్టీకి ప్రజాసోషలిస్టు పార్టీకి చెందిన సభ్యులు పాయింట్ ఆఫ్ ఆర్డర్లు ప్రవేశపెట్టి తీర్మానాన్ని ప్రతిఘటించారు శ్రీ ధోబేమీద కేసు పెట్టాడానికి ఈ తీర్మానం ఆయనమీద కేసును బలపరుస్తుందని పె వ పార్టీ సభ్యుడు శ్రీ మన్‌కార్ అభ్యంతరం తీర్మానాన్ని సభ్యులందరకూ పంపలేదు తగిన వ్యవధిని వ్యవలేదు ప్రసో పార్టీ సభ్యుడు శ్రీ రహాంగదలే అభ్యంతరం తీర్మానంలో చెప్పబడిన శ్రీ ధోబే సభలో లేనప్పుడు తీర్మానం చేయడానికి పె వ పార్టీ సభ్యుడు శ్రీ ధులూప్ అభ్యంతరం

శ్రీ ధోబేను శాసనసభనుంచి బహిష్కరించడంవలన ఆయన నియోజకవర్గ ప్రజలకు శాసన సభలో ప్రాతినిధ్యం పోతుందని ప్రసో పార్టీ సభ్యుడు శ్రీ రహాంగదలే అన్నారు శ్రీ పింటో తీర్మానంలో నవ్వినను మాత్రమే కోరుతూ సవరణ నొకదానిని తెచ్చారు

ఈ అభ్యంతరాలనూ సవరణలనూ శాసన సభ త్రోసిపుచ్చింది.

శ్రీ ధోబేపై ఎటువంటి దర్యా తీసుకోవాలో విచారించి నిర్ణయించేందుకు ఉభయ సభల సభ్యులతో కమిటీని వేయవలసిందని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పాట్కర్ కోరాడు అది కూడా త్రోసివేయ బడింది.

దర్యకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి తాను ప్రతిపక్ష సభ్యుణ్ణి ఒకర్ని భగవద్గీతానికి త్రోసివేయడానికి ఈ తీర్మానాన్ని తీసుకురాలేదనీ శ్రీ ధోబే ఇంతపూర్వం అనేకమారు ఈవిధంగా ప్రవర్తించిన విషయం సభ్యులందరకూ తెలుసుననీ ఆటువంటి సందర్భాలలో గట్టిగా వ్యవహరించక పోతే దేశంలో ప్రజాతంత్రశాసనాలు మనలేవనీ అన్నారు

శ్రీ పింటో సవరణ త్రోసి వేయబడగానే ప్రతిపక్షాలు శాసనసభనుంచి వాకౌట్‌చేయి తర్వాత తీర్మానం సభ ఆమోదం పొందింది

యోట్మల్ స్థానానికి ఎన్నిక

శాసనసభ తీర్మానం చేసి సభ్యుని బర్తరపు చేయటం భారత పార్లమెంటరీ విధాన చరిత్రలోనే ఇది ప్రథమం. ఈ దర్య వలన యోట్మల్ నియోజకవర స్థానం ఖాళీ పడింది ఈ విషయాన్ని స్పీకరు ఎన్నికల కమిషనుకు తెలియబరుస్తారు వారు ఆ నియోజకవర్గంలో ఉపఎన్నికలకు ఏర్పాట్లుచేస్తారు

అయితే శ్రీ ధోబే ఎన్నికలలో తిరిగి పోటీ చేయడానికి నిషేధంలేదు కనుక ఆయన మరల పోటీ చేసే హక్కుంది.

జామీనుపై ధోబే విడుదల

బొంబాయి ఆగస్టు 14

నిన్న మధ్యాహ్నం బొంబాయి హైకోర్టులో

కొక్కినాకు బరాస శాంతి దళాలు

బరాస ఆగస్టు 18

పై పనలోని మాన్ హిల్ కొక్కినా పాంతానికి ఒక పై నికదళాన్ని బరాస పంపనదని కనీసం మరొక దళాన్ని త్వరలో పంపనున్నదని బరాస అధికార ప్రతినిధి నేడు తెలియ చేశారు

ఆ ప్రాంతంలో శాంతి పునరుద్ధరణకుగాను ఈ దళాలను పంపినట్టు ఆ ప్రతినిధి తెలిపారు

శ్రీ ధోబే తరపున బెయిలు ఏటీవను దాఖలు చేయబడింది. జస్టిస్ దండ్రమాడ జడ్జిగా కాంటా వాలాలు విచారణ జరిపి 5 వేల రూపాయల జామీను మరో అంతసొమ్ము హామీపై విడుదల ఆదేశించారు.

కనిపించుటలేదు

నా కుమారుడు భూమా రామస్వామి మనస్సు స్థిమితంలేక 9-7-1964 వ తేదీన ఇంటినుండి వెళ్ళిపోయినాడు

గుర్తులు వయస్సు 17 సంవత్సరములు ఎత్తు 4½ అడుగులు చామనచాయ కాకి నిక్కడు తెల్లచొక్కా మనస్సు స్థిమితం లేనపుడుపాటలు, పద్యాలు పాడతాడు అడిగితే అడ్రసు చెప్పగలడు కుర్రవాడినిపట్టి ఈ దిగువ అడ్రసుకు అప్పగించిన వారికి ఛార్జీలు ఇచ్చి రు 50/- బహుమతిగా ఇవ్వబడును

భూమా ఓబుల రెడ్డి
రాజింగవరం అంబలపాడు పోస్టు
(వయా) మేదరమెట్ల
ఒంగోలు తాలూకా గుంటూరుజిల్లా

రేడియో రు10/ లు మాత్రమే

బ్యాటరీ సెల్సుతో పనిచేయు ట్రాన్సిస్టర్ పోకెట్ రేడియో అన్ని పార్టులు ఇసాన్‌లో తయారైన గ్యారంటీ అయినది

మీకు కావలసిన చోటనుండి సంగీతం వార్తలు మొదలగునవి వినండి. స్థానికంగా ప్రతిష్ఠమన్ ప్రసారం వినబడును మా సూతన పద్ధతి ప్రకారం రు 10/-ల లో ట్రాన్సిస్టర్ మీద పొందండి పోస్టేజి మరియు ప్యాకింగ్ రు 2 50 వ పై అదనం. లెదర్ కేస్ ఉచితంగా పంపబడును వి పి పి ద్వారా అడగండి నష్టపోవో డర వాపసుచేయబడును



AMERICAN TRADING AGENCY
Durgiana (A 21) Amritsar

CURRENT IMPORTANT

LENIN S PRINCIPLES AND STANDARDS OF PARTY LIFE L Slepov, Rs 0-20

Lenin was the founder and leader of the world s first Marxist party of a new type the Communist Party of the Soviet Union Lenin regarded the party as the main strength of the working class and all working people for building socialism Given in this study is the significance of Lenin s principles and standards in today's conditions.

V I LENIN ON PROLETARIAN INTERNATIONALISM A Azizyan Rs 0-30

The slogan "Workers of all countries unite was given by the founders of scientific socialism and since then it has been the battle cry of communist and worker s movement all over the world Lenin s contribution to the idea of proletarian internationalism is immense and it is of utmost importance in the present situation

Postage extra

VISALAANDHRA PUBLISHING HOUSE,
Machavaram P O VIJAYAWADA-4
VISALAANDHRA BOOK HOUSE,
Sultan Bazar HYDERABAD

ADMRAK-46

కోరమండల్ గ్రోమోర్

gromor

అమోనియం ఫాస్ఫేటు

20% నత్రజని
20% భాస్వరామ్లము

ఈ ఎరువు
వాడు పద్ధతులకు, ఏజన్సీ వివరములకు
యీ దిగువ అడ్రసుకు వ్రాయండి.

మెసర్సు: ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్.,
ఫర్టిలైజర్ డిపార్టుమెంటు,
నెం. 66, రాష్ట్రపతి రోడ్,
పోస్టుబాక్సు నెం. 53,
సికిందరాబాదు - ఆం ప్ర

వాటర్‌బరీస్ కాంపౌండ్ త్రాగి
ఎత్తి లేబిలు
జలుబును ఎదుర్కొండి

మామూలుదని భావించే జలుబు మీలోని రోగమును ఎదుర్కొనే శక్తిని పోగొట్టుతుంది దేహమును బలహీనపరచి రోగములు కలిగే అవకాశమును కలిగిస్తుంది వాటర్‌బరీస్ కాంపౌండ్‌యొక్క విశిష్టమైన త్రివిధ క్రియ ఉపశమనమును కలిగిస్తుంది మళ్లీ సత్తువనిస్తుంది మరియు రోగనిరోధక శక్తిని హెచ్చుచేస్తుంది దానిలోని తులనుగా పనిచేసే క్రియోసోట్ మరియు గయికోల్ జలుబునుండి ఉపశమనము కలిగించును దానిలో చేరే ఇనుముయొక్క సత్తువ మరియు బలవర్ధక పదార్థములు మార్ట్ మరియు స్లీహ సారములు ఆకలిని పుట్టించును కోల్పోయిన శక్తిని భర్తీచేయును రోగము మళ్లీ రాకుండా ఉండేలా రోగనిరోధక శక్తిని కలిగించును

ఏ శీతోష్ణస్థితిలోనైనా రోగనిరోధక శక్తికి ఎత్తి లేబిలుగల వాటర్‌బరీస్ కాంపౌండ్ త్రాగండి.





వాటర్‌బరీస్ కాంపౌండ్‌లోగల క్రియోసోట్ మరియు గయికోల్ కఫమును విడదీసి ఉమ్మిలో పోయేలాచేయును మరియు కుళ్లుటను అడ్డును అవి ఊపిరితిత్తులను శుభ్రపరచును దగ్గు జలుబు ఉబ్బసపు అసౌఖ్యము శ్వాసనాళపు అస్వస్థతలను పోగొట్టుటలో సహకరించును మరియు రోగములు మళ్లీ రాకుండా చేయును.

వాటర్‌బరీస్ కాంపౌండ్
దగ్గు, జలుబు, శ్వాసనాళపు అస్వస్థతలు, ఉబ్బసపు అసౌఖ్యములను
నివారించుటకు శక్తిని కలిగించును

(వార్నర్ లెంబర్ట్ ఫార్మస్యూటికల్ కార్పొరేషన్ (పరిమితమైన బాధ్యతతో యు ఎస్ ఎ లో సంస్థాపితము)

WT WL 2148

సంపాదకవర్గం: కాట్రగడ్డ రాజగోపాలరావు (అధ్యక్షులు) ఏటుకూరు బలరామమూర్తి తుమ్మల వెంకటరామయ్య విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు స్వతంత్ర అచ్చు ప్రింటర్స్, విజయవాడ-4